# ప్రజా తపన

prajathapana.com

News that matters




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 177 గురువారం 24 ఆగస్ట్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# జాబిల్లి చెంతకు చేరిన చంద్రయాన్-3 స్పేస్ క్రాఫ్ట్

## చంద్రుడిపై భారత రెపరెపలు

**శ్రీహరికోట, ఆగస్టు 23**

భారత్ చరిత్ర సృష్టించింది. చంద్రయాన్ చారిత్రక క్షణాలకు వేదికైంది. ల్యాండర్ సురక్షితంగా దిగాలని ఆలయాల్లో హోమాలు, దర్గాల్లో ప్రార్థనలు చేస్తున్నారు. ఇప్పటివరకు అన్ని దశలను విజయవంతంగా పూర్తి చేస్తుకున్న వ్యోమనౌక దక్షిణ ధ్రువంపై ల్యాండింగ్‌కు ఉపక్రమిస్తోంది. ఇదిలా ఉండగా.. చంద్రయాన్-3 వ్యోమనౌక షెడ్యూల్ కంటే ముందే ల్యాండింగ్ అయింది. ఈ సాయంత్రం 5.44 గంటలకు ల్యాండర్ మాడ్యూల్ నిర్దేశిత ప్రాంతానికి చేరుకుంది. ఈ విషయాన్ని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) వెల్లడించింది.” ఆటోమేటిక్ ల్యాండింగ్ సీక్వెన్స్(ఏఎల్ఎస్)ను ప్రారంభించేందుకు అంతా సిద్ధంగా ఉందని ఇస్రో ట్విట్టర్ వేదికగా తెలిపింది. “సాయంత్రం 5.44 గంటలకు ల్యాండర్ మాడ్యూల్ నిర్దేశిత ల్యాండింగ్ ప్రదేశానికి రానుంది. ఏఎల్ఎస్ కమాండ్‌ను స్వీకరించిన వెంటనే ల్యాండర్ మాడ్యూల్ థ్రాటల్‌బుల్ ఇంజిన్ల వేగాన్ని తగ్గించుకుంటూ ముందుకెళ్తుంది” అని ఇస్రో రాసుకొచ్చింది. ల్యాండింగ్ ప్రక్రియను సాయంత్రం 5.20 గంటల నుంచే ఇస్రో తమ వెబ్‌సైట్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేసింది. గంటకు దాదాపు 6 వేల కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్న వ్యోమనౌక జోరుకు ఈ 17 నిమిషాల్లోనే కళ్లెం వేసి, చందమామ దక్షిణ ధ్రువంపై సురక్షితంగా దించాలి. దీన్ని సాఫ్ట్ ల్యాండింగ్ అంటారు. ల్యాండింగ్ పూర్తయిన తర్వాత వెంటనే వ్యోమనౌక కాళ్లలోని ‘టచ్‌డౌన్ సెన్సర్లు’.. ఆన్‌బోర్డ్ కంప్యూటర్‌కు మెసేజ్‌ను పంపుతాయి.విక్రమ్ ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ కావాలని దేశవ్యాప్తంగా పలు దేవాలయాల్లో పూజలు జరిగాయి.. యోగా గురువు రామ్‌దేవ్ బాబా హరిద్వార్‌లో హోమం చేశారు.

రాజస్థాన్లోని అజ్మీర్ షరీఫ్ దర్గాలో ప్రార్థనలు జరిగాయి. దేశవ్యాప్తంగా విద్యార్థులు జాతీయ జెండాలు పట్టుకుని పాటలు పాడారు. అలాగే ల్యాండింగ్ ప్రక్రియ ప్రత్యక్ష ప్రసారం కోసం వారంతా ఎదురుచూసారు. ప్రముఖ సైకత శిల్పి సదర్శన్ పట్నాయక్ తన కళతో చంద్రయాన్-3 విజయాన్ని ఆకాంక్షించారు. చంద్రయాన్-3 ప్రయోగం విజయం సాధించాలంటూ సోషల్ మీడియాలో పోస్టులు వెల్లువెత్తాయి. ల్యాండర్ ల్యాండింగ్ అయిన తర్వాత రోవర్ బయటకు వస్తుంది. ల్యాండర్, రోవర్ 14 రోజుల పాటు చంద్రుడి ఉపరితలంపై పరిశోధనలు సాగించనున్నాయి. 41రోజుల సుదీర్ఘ ప్రయాణం తర్వాత జాబిల్లికి చేరువైంది చంద్రయాన్-3. సుమారు 4లక్షల కిలోమీటర్లు ప్రయాణించి చంద్రుని ఉపరితలంపై ల్యాండ్ అయింది. ల్యాండర్ విక్రమ్. బుధవారం సాయంత్రం 5:45కి ల్యాండింగ్ ప్రక్రియ మొదలైంది. జర్నీ సక్సెస్ అవ్వడంతో.. భారత్ సరికొత్త చరిత్ర సృష్టిస్తుంది. జాబిల్లి దక్షిణ ధృవంపై దిగింది చంద్రయాన్-3 ల్యాండర్. అత్యంత భారీ మంచు నిల్వలు ఉన్నట్టు భావిస్తోన్న దక్షిణ ధృవంపై సాఫ్ట్ ల్యాండింగ్కి ప్రయత్నించింది. చంద్రుని ఉపరితలంపై దిగే టైమ్లో రెండు ఇంజిన్లను ఆన్ చేసారు. చరిత్ర సృష్టించడమే లక్ష్యంగా జులై 14న నింగిలోకి దూసుకెళ్లింది చంద్రయాన్-3. శ్రీహరికోట నుంచి అంతరిక్షంలోకి వెళ్లిన చంద్రయాన్-3... వివిధ దశలను దాటుకొని చంద్రునికి దగ్గరైంది. అంతా అనుకున్నట్టు చంద్రునిపై అడుగుపెట్టింది. ఆ



వెంటనే.. ల్యాండర్ కాళ్లకు అమర్చిన సెన్సార్లు.. జాబిల్లి ఉపరితలాన్ని నిర్ధారించుకున్న తర్వాత ఇంజిన్లు ఆఫ్ అయ్యాయి. సాఫ్ట్ ల్యాండింగ్ జరిగింది. ప్రపంచ దేశాల చూపులన్నీ చంద్రయాన్-3పైనే!. జాబిల్లిపై చంద్రయాన్-3ని భారత్ సాఫ్ట్ ల్యాండ్ చేయగలుతుందా లేదా అని వెయ్యి కళ్లతో చూస్తున్నాయ్! చంద్రయాన్ 3 ల్యాండింగ్కు సంబంధించి ఓ కీలక ట్వీట్ చేసింది ఇస్రో. అంతా అనుకూలంగా ఉందని.. ప్రక్రియ నిరంతరం కొనసాగుతోందని, ల్యాండర్ ప్రతి కార్యాచరణను తాము గమనిస్తున్నామని తెలిపింది. చంద్రుని దగ్గర 10 మీటర్లకు చేరుకున్న వెంటనే చంద్రయాన్ వేగం సెకనుకు 1.68 మీటర్లుగా ఉంటుంది. ల్యాండింగ్ సమయంలో వేగాన్ని కొలవడానికి వాహనంలో లేజర్ డాప్లర్ వెలోసిమీటర్ను అమర్చారు. సాఫ్ట్ ల్యాండింగ్ను విజయవంతం చేసేందుకు.. ఇస్రో చంద్రయాన్ ల్యాండింగ్ అల్గారిథమ్ను మార్చింది. మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్సింగ్ కూడా ఇస్రో శాస్త్రవేత్తలకు కంగ్రాట్స్ తెలిపారు. ప్రధాని మోదీ కృషి వల్లే చంద్రయాన్-3 గమ్యాన్ని చేరుతోందని అన్నారు. చంద్రయాన్ సక్సెస్ అవుతుందంటూ పేర్కొన్నారు. 54ఏళ్ల ప్రస్థానంలో అనేక సంచలన విజయాలను తన ఖాతాలో వేసుకుంది భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ. 1969లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఏర్పాటైతే, కేవలం ఆరేళ్లలోనే తొలి ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి పంపి సంచలనం సృష్టించింది. 1975లో ఆర్యభట్టను నింగిలోకి పంపి విజయం సాధించింది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించి సక్సెస్ కొట్టింది ఇస్రో.చంద్రునిపై ఇంతవరకూ మూడు దేశాలే సాఫ్ట్ల్యాండింగ్ చేశాయి. అమెరికా, రష్యా, చైనా మాత్రమే మూన్ మిషన్లో సఫలం అయ్యాయి. ఇప్పుడు విక్రమ్ సాఫ్ట్ ల్యాండింగ్ తో నాలుగో దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది.

ఇస్రో సైంటిస్టుల కుటుంబాల్లో సంబరాలు..

జాబిల్లి మీద చంద్రయాన్ అడుగుపెట్టిన వేళ ఈ మిషన్లో భాగస్వాములైన సైంటిస్టుల కుటుంబాలు సంబరాల్లో మునిగితేలుతున్నాయి

# గ్రీన్ ఎనర్జీలో ఏపీ ఆదర్శం

**విజయవాడ, ఆగస్టు 23**

మూడు పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. నంద్యాల జిల్లాలో ఏర్పాటు కానున్న సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులకు బుధవారం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. 8 వేల ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం జగన్ తెలిపారు. పర్యావరణ హితంగా ఈ ప్రాజెక్టు ఉంటుందన్నారు. సోలార్ పవర్ ప్రాజెక్టు వల్ల ఉద్యోగ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. సోలార్ ఎనర్జీ కోసం రూ. 2.49 పైసలతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టుల కోసం ఔఊఖఅతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్ విషయంలో ఇబ్బంది లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. మరికొన్ని ప్రాంతాల్లో విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని, గ్రీన్ ఎనర్జీని



ఉత్పత్తి చేసే విషయంలో దేశంలోనే ఆదర్శంగా నిలుస్తామని చెప్పారు. పంప్ స్టోరేజ్ ప్రాజెక్టుల వల్ల భవిష్యత్తు తరాలకు గ్రీన్ ఎనర్జీ అందుతుందని సీఎం జగన్ చెప్పారు. కాలుష్య కారక విద్యుత్‌పై ఆధారపడే పరిస్థితి క్రమేణా తగ్గుతుంది. భవిష్యత్తులో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. వీటికి అనుబంధంగా సోలార్, విండ్ ప్రాజెక్టులు అనుసంధానం అవుతున్న తీరు గ్రీన్ ఎనర్జీలో విప్లవానికి దారితీస్తాయని చెప్పారు. ఉదయం 6 నుంచి సాయంత్రం వరకూ సోలార్ వస్తుంది. సాయంత్రం నుంచి తెల్లవారుజామువరకు విండ్ ఎనర్జీని వాడుకోవచ్చన్నారు. పీక్ అవర్స్‌లో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులను

02

# ఆర్థిక ప్రగతితో యోగి సర్కార్

## 16 శాతం వృద్ధిరేటు నమోదు

**లక్నో, ఆగస్టు 23:**

ఉత్తరప్రదేశ్‌ను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చేస్తున్న ప్రయత్నాలు ఫలించాయి. ప్రయివేటు పెట్టుబడులను ఆకర్షించాలన్నా.. కోట్లాది మందిని పేదరికం నుంచి బయటికి తీసుకొచ్చి జనజీవన స్రవంతిలోకి తీసుకురావాలన్న అంత్యోదయ తీర్మానంతో.. ప్రతి రంగంలోనూ యోగి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చేస్తున్న ప్రయత్నాలు యూపీకి కొత్త చిత్రాన్ని తీసుకొస్తోంది.ఆర్థిక గణాంకాలను పరిశీలిస్తే.. కొవిడ్ -19 ప్రపంచ మహమ్మారి కారణంగా.. గత 2-3 సంవత్సరాలలో మొత్తం ప్రపంచం, దేశంలో ఆర్థిక మాంద్యం ఉంది. ఇంత జరిగినా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పటిష్టతతో వృద్ధిని కొనసాగించగలిగింది. ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో చేసిన కృషి ఫలితంగా రాష్ట్ర వార్షిక ఆదాయం



నిరంతరం పెరుగుతోంది. జీఎస్డీపీ (స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి) 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ. 16,45,317 కోట్లు, ఇది 2021-22లో దాదాపు 20% పెరిగి రూ. 19,74,532 కోట్లకు చేరుకుంది. మరోవైపు, 2022-23కి సిద్ధం చేసిన ముందస్తు అంచనాల ఆధారంగా రాష్ట్ర ఆదాయం రూ.21.91 లక్షల కోట్లుగా అంచనా వేయబడింది.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆగస్టు 2023 బులెటిన్ ప్రకారం, బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుండి నిధులను

02

# గ్రీన్ ఎనర్జీలో ఏపీ ఆదర్శం

(మొదటిపేజీ తరువాయి)

వినియోగించుకుంటామని సీఎంతెలిపారు.
ఒక కృత్రిమ బ్యాటరీగా పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు పనిచేస్తాయని.. కాలుష్య రహిత విద్యుత్ ఉత్పాదనలో ఏపీ మొదటి స్థానంలో నిలిచేలా ఈ అడుగులు వేస్తున్నామన్నారు. ఏపీలో 8999 మెగావాట్లకు సంబంధించి సోలార్, విండ్ పవర్ ఉందన్నారు. రైతులకు ఉచితంగా పగటిపూటే విద్యుత్తు అందుబాటులోకి రావాలని, 7200 మెగావాట్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతో రూ. 2.49లకే ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. రైతులకు ఉచితంగా కరెంటును సమర్థవంతంగా కొనసాగించేందుకు, ఎలా ధోకా లేకుండా ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏర్పాటు చేసిందని తెలిపారు. తక్కువ ధరకే కరెంటు వస్తున్నందువల్ల ప్రభుత్వానికి, జెన్‌కోకు వెసులుబాటు కలుగుతుందన్నారు. వేల మెగావాట్ల ప్రాజెక్టులకు సంబంధించి లొకేషన్లను గుర్తించామని.. 29 ప్రాజెక్టులకు సంబంధించి 33వేల మెగావాట్లకు పైగా ప్రాజెక్టు నివేదికలు సిద్ధం అయ్యాయని తెలిపారు. కొన్ని డీపీఆర్‌లు కూడా సిద్ధం అయ్యాయి... వివిధ కంపెనీలకు అలాట్‌మెంట్‌కూడా చేశామని.. ఇందులో భాగంగానే ఇవాళ ఎన్‌హెచ్‌పీసీతో ఒప్పందం చేసుకుంటున్నామని తెలిపారు. యాగంటిలో, కమలపాడులో దాదాపుగా 2వేల మెగావాట్లకు సంబంధించి రూ.10వేల కోట్లతో చెరిసగం వాటాతో ప్రాజెక్టుల నిర్మాణానికి ఎంఓయూ కుదుర్చుకుంటున్నామని తెలిపారు. ఈ రెండు సంస్థలూ మరింతగా అడుగులు ముందుకేసేందుకు మరో 3700 మెగావాట్లకు సంబంధించిన ఫీజబిలిటీ స్టడీలు జరగుతున్నాయని తె?లాపుర. ప్రభుత్వ సంస్థల విద్యుత్ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, ప్రయివేటు కంపెనీలను కూడా ప్రోత్సహిస్తున్నామని.. గ్రీన్ ఎనర్జీ విషయంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తామని జనగ్ తెలిపారు. 2300 మెగావాట్ల సౌరవిద్యుత్ గ్రీన్ కో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తున్నామని.. 2300 మందికి ఉద్యోగావకాశాలు వస్తాన్నారు. ఆర్సెలర్ మిట్టల్ కూడా 1014 మెగావాట్ల సోలార్, విండ్ పవర్ పనులకు శంకుస్థాన చేస్తున్నాం. దాదాపు వేయి మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. ఎకోరన్ సంస్థ 2వేల మెగావాట్ల పునర్ ఉత్పాదక ప్రాజెక్టులకు కూడా శంకుస్థాపన చేస్తున్నాం. మరో 2 వేలమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రాబోయే రోజుల్లో స్థానికంగా మన పిల్లలకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని.. ప్రతి మెగావాట్ ఉత్పత్తికి ఆ ప్రాజెక్టుల లైఫ్ ఉన్నంతకాలం రాయల్టీ కింద రూ.1లక్ష చొప్పున వస్తుందని తెలిపారు. జీఎస్టీ ఆదాయం కూడా ప్రభుత్వానికి వస్తుందన్నారు., సహకారం అందిస్తున్న రైతులకు, రాష్ట్ర ప్రభుత్వం మధ్యవర్తిగా ఉంటూ ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.30వేలు లీజు చొప్పున వస్తుందని జగన్ తెలిపారు. ప్రతి రెండేళ్లకు 5శాతం లీజు రుసుము పెరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టుల వల్ల రైతులకూ మంచి జరుగుతుందని.. దశాబ్దాలుగా నీళ్లకు కటకటలాడే ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టుల కారణంగా రైతులకు మంచి జరుగుతుందని తెలిపారు.

# ఆర్థిక ప్రగతితో యోగి సర్కార్

(మొదటిపేజీ తరువాయి)

ఆకర్షించడంలో ఉత్తరప్రదేశ్ 16.2% పెట్టుబడితో దేశంలో అగ్రస్థానంలో ఉంది. 2022-23లో బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి నిధుల సమీకరణలో యూపీ 16.2% వృద్ధిని నమోదు చేసిందని, 2013-14 ఆర్థిక సంవత్సరంలో 1.1%తో పోలిస్తే 15 రెట్లు పెరిగిందని ఆర్‌బీఐ నివేదిక పేర్కొంది. ఇది మాత్రమే కాదు, ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేసేవారి సంఖ్య పరంగా దేశంలో రెండవ అతిపెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్. జూన్ 2014లో, యుపి నుండి 1.65 లక్షల ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయగా, జూన్ 2023 నాటికి వారి సంఖ్య 11.92 లక్షలకు పెరిగింది. పేదరికాన్ని రూపుమాపేందుకు, పేదలను దారిద్ర్య రేఖ నుంచి బయటకు తీసుకొచ్చేందుకు పలు పథకాల ద్వారా వారి ఆదాయాన్ని పెంచేందుకు యోగి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు హర్షణీయ ఫలితాలను ఇచ్చాయి. నీతీ ఆయోగ్ నివేదిక 'నేషనల్ మల్టీడైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్: ఎ ప్రోగ్రెస్ రివ్యూ 2023' ప్రకారం, 2015-16, 2019-21 మధ్య, భారతదేశంలో రికార్డు స్థాయిలో 13.5 కోట్ల మంది ప్రజలు బహుమితీయ పేదరికం నుండి బయటపడ్డారు, ఉత్తరప్రదేశ్ అత్యధిక సంఖ్యలో పేదలను కలిగి ఉంది. భారీ క్షీణత నమోదైంది. నివేదిక ప్రకారం, ప్రభుత్వం అర్థవంతమైన కృషి కారణంగా 3.43 కోట్ల మంది ప్రజలు బహుమితీయ పేదరికాన్ని అధిగమించగలిగారు. 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, 707 పరిపాలనా జిల్లాలకు బహుమితీయ పేదరిక అంచనాలను అందిస్తూ, ఉత్తరప్రదేశ్‌లో బహుమితీయ పేదల నిష్పత్తిలో అత్యంత విస్తృతమైన క్షీణత నమోదైందని నివేదిక పేర్కొంది. యూపీ తర్వాత బీహార్, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్ వంటి రాష్ట్రాల సంఖ్య ఇప్పుడు వచ్చింది. ఒకప్పుడు బీమారుగా పిలిచే ఉత్తరప్రదేశ్ ఇప్పుడు రెవెన్యూ మిగులు రాష్ట్రంగా మారింది. 2016-17 సంవత్సరంలో, రాష్ట్ర పన్నుల ఆదాయం సుమారు 86 వేల కోట్ల రూపాయలుగా ఉంది, ఇది 2021-22 సంవత్సరంలో 01 లక్షల 47 వేల కోట్ల రూపాయలకు చేరుకుంది (71% పెరుగుదల). 2016-17 సంవత్సరంలో అమ్మకపు పన్ను/వ్యాట్ దాదాపు రూ. 51,883 కోట్లు, ఇది 2022-23 సంవత్సరంలో రూ. 125 వేల కోట్లు దాటింది. ఉత్తరప్రదేశ్‌లో పెట్రోల్, డీజిల్, ఏడీఎఫ్, వ్యాట్ రేటు అనేక రాష్ట్రాల కంటే తక్కువగా ఉంది. మే 2022 తర్వాత రేట్లలో ఎటువంటి మార్పు లేదు. యోగి ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ ఫలితంగా 2022-23 ఎఫ్ఆర్‌బిఎం చట్టంలో ద్రవ్య లోటు పరిమితిని 4.0% నుండి 3.96% వద్ద ఉంచడంలో విజయం సాధించబడింది. 2022-23 బడ్జెట్‌లో యుపిలో బడ్జెట్‌లో 8% రుణాల వడ్డీకి ఖర్చు చేయబడిందని గణాంకాలు చెబుతున్నాయి. బలమైన ఆర్థిక వ్యవస్థ లేకుండా ఇది సాధ్యం కాదు.

# ఈసీ ఐకాన్ గా సచిన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:**



భారత ఎన్నికల సంఘం 'నేషనల్ ఐకాన్' మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎన్నికల కమిషన్?, సచిన్? టెండూల్కర్‌కు మధ్య బుధవారం అవగాహన ఒప్పందం జరుగనుంది. ఎన్నికల పక్రియలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా అవగాహన కల్పించేందుకు ఈసీ ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా సచిన్ ఓటర్లు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించనున్నారు. ప్రస్తుతం దేశంలో 94.50 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ప్రకటించింది. సుమారు దేశంలో 140 కోట్లకు పైగా జనాభా ఉండగా జనవరి 1 నాటికి 94,50,25,694 మంది ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు ఈసీ తెలిపింది. 1951లో మొదటిసారి జరిగిన సార్వత్రిక ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుతం ఓటర్ల శాతం ఆరు రెట్లు పెరిగింది. మొత్తం ఓటర్లలో సుమారు 31.50 కోట్ల మంది ఓటర్లు గత 2019 లోక్‌సభ ఎన్నికల ఓటింగ్?కు దూరంగా ఉన్నారు. వీరిలో ఎక్కువ శాతం మంది ఓటర్లు పట్టణ ప్రాంతాల్లోని ప్రజలు, యువతతో పాటు వలస వెళ్లిన వారు ఉన్నారు. ప్రజాస్వామ్య దేశంలో యువత ఓటింగ్‌కు దూరంగా ఉండడంపై ఈసీ ఆందోళన వ్యక్తం చేసింది. వారిలో చైతన్యం నింపేందుకు, ఓటు ప్రాముఖ్యతను వివరించేందుకు ఈసీ నేషనల్ ఐకాన్ పేరుతో ప్రముఖులతో అవగాహన కుదుర్చుకుంటోంది. పెద్ద ఎత్తున ప్రచారం చేపడుతోంది. అవగాహన ఒప్పందంలో భాగంగా సచిన్ మూడేళ్ల పాటు ఓటర్లకు అవగాహన కల్పించనున్నారు. ఎన్నికల్లో ఓటింగ్? శాతం పెంచేందుకు ఎన్నికల సంఘం, సచిన్? సంయుక్తంగా కృషి చేస్తారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ తక్కువగా నమోదవుతోంది. పట్టణ ప్రజలు, యువత ఓటింగ్?పై ఆసక్తి చూపడం లేదు. వారిలో అవగాహన కల్పించేందుకు ఎన్నికల కమిషన్ చర్యలు చేపట్టింది. సచిన్‌కు మంచి పేరు ప్రఖ్యాతులు ఉండడంతో ఆయన చెబితే ప్రభావం ఉంటుందని ఈసీ నమ్ముతోంది. ముఖ్యంగా పట్టణ యువతను సచిన్ ప్రభావితం చేయగలరని ఈసీ ఈసీ విశ్వాసంతో ఉంది. ఈ నేపథ్యంలో ఆయనతో ఒప్పందం కుదుర్చుకుంది. రాబోయే అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల పక్రియలో యువత? ఎక్కువగా పాల్గొనేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయపడింది. సచిన్‌కు ఉన్న ఫాలోయింగ్ ఓటింగ్ శాతాన్ని పెంచడానికి దోహద పడుతుందని భావిస్తోంది. ఇందులో భాగంగా బుధవారం సచిన్‌తో అవగాహన ఒప్పందం చేసుకోనుంది. ఎన్నికల్లో ఓటింగ్? శాతం పెంచేందుకు ఎన్నికల కమిషన్ ప్రసిద్ధి చెందిన వ్యక్తులను 'నేషనల్ ఐకాన్'గా నియమిస్తుంది. వీరి ద్వారా ప్రజలు ఓటింగ్? పక్రియలో పాల్గొనేలా అవగాహన కల్పిస్తుంది. 2019 లోక్?సభ ఎన్నికల సందర్భంగా ఎమ్?ఎస్? ధోని, అమిర్ ఖాన్, మేరీ కోమ్ 'నేషనల్ ఐకాన్'గా వ్యవహరించారు. 2022లో పంకజ్ త్రిపాఠీని నేషనల్ ఐకాన్‌గా నియమితులయ్యారు. సచిన్ టెండూల్కర్ తన కెరీర్‌లో 200 టెస్ట్ మ్యాచ్‌లలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. ఇది ప్రపంచంలో సాటిలేని రికార్డు. మొత్తం 664 మ్యాచ్‌ల్లో 48.52 సగటుతో, 67 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో 100 సెంచరీలు చేశారు. 164 అర్ధ శతకాలు బాదారు. మొత్తం 34,357 పరుగులు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా సచిన్ రికార్డులకెక్కారు. అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలు సాధించిన ఏకైక ఆటగాడిగా క్రికెట్ చరిత్రలో చెదరని చరిత్రను లిఖించారు. అంతేకాకుండా.. ఆరు ప్రపంచ కప్‌లలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాడు. అతను 2011 ప్రపంచ కప్ గెలవడంలో కీలక బాధ్యత వహించాడు.

# అప్పులతో ఎపి కుంగుతోంది

**విశాఖపట్టణం, ఆగస్టు 23**



విశాఖలో నేడు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పదాధికారులు సమావేశం జరిగింది. ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురంధేశ్వరి అధ్యక్షతన ఈ పదాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పనితీరు ఆందోళన కరంగా వుందిని ఆమె అన్నారు. నాణ్యతలేని మద్యం విక్రయిస్తూ ప్రజల ప్రాణాలును హరిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ మరణాలను హత్యలుగానే చేస్తున్నట్లుగానే భావించాలన్నారు పురంధేశ్వరి. అప్పుల భారంతో రాష్ట్ర ప్రభుత్వం కృంగిపోతుందని, వైసీపీ ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాల్లో ఏడు లక్షల నలభై నాలుగు వేల కోట్ల రూపాయలు అప్పులు చేసిందన్నారు పురంధేశ్వరి. ఎప్పుడు మీడియాకి దూరంగా ఉన్న ఆర్థిక మంత్రి బుగ్గన ఈరోజు మీడియా ముందుకు వచ్చి వివరణ ఇవ్వాల్సిన అవసరం వచ్చిందని, ప్రభుత్వం ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు చేసిన పరిస్థితి అని ఆమె వ్యాఖ్యానించారు. గ్రామపంచాయతీలు నిధులను దారి తప్పించారని, చిన్న చిన్న కాంట్రాక్టర్లుకు చెల్లించవలసిన బకాయిలు ఇవ్వలేదని ఆమె మండిపడ్డారు. టీటీడీ చైర్మన్ క్రిస్టియన్ ను నియమించారని ఆమె ధ్వజమెత్తారు. మతమార్పిడులకు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల భక్తులకు రక్షణ కల్పించవలసిన బాధ్యత టీటీడీ ఉందని ఆయన అన్నారు. కొండలు నరికేస్తే జంతువులు బయటకే వస్తాయని, ఎర్రచందనం బయటికి తరలించేస్తున్నారన్నారు పురంధేశ్వరి.

# గన్నవరం ఇంఛార్జ్ గా యార్లగడ్డ వెంకట్రావు!



**అధికారికంగా ప్రకటించిన లోకేష్**

**తల్లిలాంటి పార్టీకి వంశీ వెన్నుపోటు పొడిచారు**

**పిల్లసైకోని రాజకీయంగా శాశ్వత సమాధి చేయాలి**

**కలసికట్టుగా గన్నవరంలో పసుపుజెండా ఎగురేయాలి**

**గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి చేసే బాధ్యత నాది**

**లోకేష్ సమక్షంలో టిడిపిలోకి చేరికలు**

**గన్నవరం**

గన్నవరం ఇంఛార్జ్ గా యార్లగడ్డ వెంకట్రావును ప్రకటిస్తున్నా, పిల్లసైకో వంశీని, సన్నబియ్యం సన్నాసి వంశీని ఓడించడమే లక్ష్యంగా కార్యకర్తలంతా పనిచేయాలని యువనేత నారా లోకేష్ పిలుపునిచ్చారు. గన్నవరం సమీపంలోని చినఅవుటపల్లి ఎస్.ఎమ్.కన్వెన్షన్ హాలులో పలువురు వైసిపినేతలు, వారి అనుచరులతో యువనేత లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... టీడీపీ కంచుకోట గన్నవరం. ఎందరో గొప్పవ్యక్తులు ఎమ్మెల్యేలుగా గన్నవరం నుండి ఎన్నికయ్యారు. గతంలో మేము చేసిన తప్పువల్లే గన్నవరం ప్రజలు ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారు. హేమాహేమీలను కాదని పేరు కూడా తెలియని వంశీని ఎమ్మెల్యేను చేశాం. 2019లోనూ భిన్నాభిప్రాయాలున్నా రెండోసారి వంశీని ఎమ్మెల్యేను చేశాం. ఇప్పుడు మాపై తప్పుడు ఆరోపణలు చేసే వంశీ ఆనాడు ఎందుకు బి.ఫామ్ తీసుకున్నాడు? రాజకీయాల్లో నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలి. దేవుడు అన్నిరకాల పరీక్షలు పెడతారు, వాటిని తట్టుకున్నవారే నిలబడతారు. నాపైన, పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలపై అక్రమంగా ఈ ప్రభుత్వం వచ్చాక తప్పుడు కేసులు పెట్టింది. గన్నవరం టీడీపీ కార్యకర్తలపై దొంగ కేసుల పెట్టి, పార్టీ కార్యాలయంపైనా ఈ పిల్లసైకో దాడులు చేయించాడు. పిల్లసైకోను గెలిపించడానికి కృషి చేసిన టీడీపీ కార్యకర్తలపైనే కేసులు పెట్టి వేధించారు, అతనికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తా. 2019 ఎన్నికల్లో టీడీపీ ఓడిన తర్వాత తల్లిలాంటి పార్టీకి వెన్నుపోటు పొడిచిన వంశీని రాజకీయంగా శాశ్వతంగా సమాధి చేయాలి, గన్నవరం గడ్డపై టిడిపి జెండా ఎగురవేయడమే లక్ష్యంగా అందరూ కలసికట్టుగా పనిచేయాలి. అర్జునుడు కుటుంబానికి అండగా ఉంటాం! పిల్లసైకో వైసీపీలోకి వెళ్లిన తర్వాత ధైర్యంగా బచ్చుల అర్జునుడు ముందుకు వచ్చారు. అంచలంచెలుగా అర్జునుడు పార్టీలో ఎదిగారు. అమరావతి కోసం అసెంబ్లీలో పోరాడారు. వైసీపీ మంత్రులు ఎమ్మెల్సీలకు డబ్బులిచ్చి లాగాలని చూసినా నేను పుట్టింది టీడీపీలో, చనిపోయేది కూడా టీడీపీలోనే అని అర్జునుడు అన్నారు. కౌన్సిల్ లో నాపై దాడి చేసేందుకు ఒక మంత్రి ప్రయత్నిస్తే అర్జునుడు ముందుండి పోరాడారు. వైసీపీ వచ్చాక చాలా మంది ఇబ్బంది పడి జైలుకు వెళ్లారు. మీ అందర్నీ కాపాడుకునే బాధ్యత నేను తీసుకుంటా. 2019 నుండి 2024 మధ్య ఎక్కువ ప్రజా సమస్యలపై పోరాడి ఎక్కువ కేసులున్నవారికి నామినేటెడ్ పోస్టుచ్చే బాధ్యత నేను తీసుకుంటా. బచ్చుల అర్జునుడు కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటాం. పిల్లసైకోను శాశ్వతంగా సాగనంపండి! పిల్ల సైకో వంశీని శాశ్వతంగా రాజకీయాల నుండి తప్పించాలి. పంచాయతీ రాజ్ మంత్రిగా ఉన్నప్పుడు గన్నవరం నియోజకవర్గానికి పెద్దమొత్తంలో నిధులు అందించాం. నేను క్షమాపణ చెప్పాలని అంటున్నారు...హెచ్సీఎల్, అపోలో టైర్స్ పరిశ్రమలు తెచ్చినందుకు, సీసీ రోడ్లు వేసినందుకు, పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను అందించినందుకు క్షమాపణ చెప్పాలా? పట్టిసీమ కట్టిన దేవుడు చంద్రబాబు అని వంశీనే అన్నాడు, రెండు రోజుల తర్వాత పార్టీ మారాడు. ఒక్కరు పోతే వందలాది మంది నేతలను టీడీపీ తయారు చేస్తుంది. పార్టీ ఆవిర్భావం తర్వాత మంగళగిరిలో టీడీపీ రెండు సార్లే గెలిచింది, కష్టమైన నియోజకవర్గాన్ని నేను ఎంచుకున్నా. కానీ భయపడి పారిపోలేదు. అధికారంలోకి వచ్చాక నిరంతరం నేను మీకు అందుబాటులో ఉంటా. వైసీపీ నుండి టీడీపీలో చేరేవారిని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నా. వైసీపీ కార్యకర్త చనిపోతే కనీసం పట్టించుకోరు, కానీ టీడీపీ కార్యకర్తకు ఏదన్నా అయితే కంటికిరెప్పలా చూసుకుంటున్నాం. కార్యకర్తల సంక్షేమానికి రూ.100 కోట్లకు పైగా ఖర్చు పెట్టాం. భువనేశ్వరమ్మకు కానుకగా ఇస్తాం: యార్లగడ్డకలసికట్టుగా పని చేసి గన్నవరంలో వంశీని ఓడిస్తాం. గన్నవరాన్ని భువనేశ్వరమ్మకు కానుకగా ఇస్తాం. నేను పెత్తనం చేయడానికి పార్టీలోకి రాలేదు, గన్నవరంలో టీడీపీ జెండా ఎగరేయడానికి వచ్చా. టీడీపీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పని చేస్తానని టిడిపి నేత యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. వైసీపీలో నాతో పాటు పలువురు కార్యకర్తలకు తీరని అన్యాయం జరిగింది. నేను అధికారం కోసం టీడీపీలోకి రాలేదు, వంశీని ఓడించడమే మా లక్ష్యం. నేను నిజాయితీగానే పని చేస్తున్నా. వైసీపీ నుండి వచ్చే కార్యకర్తలు, నాయకులు ఏమీ ఆశించి రావడంలేదు. గన్నవరానికి మంచి భవిష్యత్ ఉండాలని, అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నారు. నేను ఓడిన తర్వాత 4నెలలు ఇంచార్జ్ గా ఉన్నా టీడీపీ కార్యకర్తలపై కేసులు పెట్టి వేధించలేదు. దార్శనికుడు చంద్రబాబు విజన్ వల్లే ఐటీ రంగం అబివృద్ధి చెందింది.
గత నాలుగేళ్లుగా గన్నవరంలో భూముల రేట్లు తగ్గిపోయాయి. గన్నవరానికి టీడీపీ ఏం చేసిందో నాకు అవగాహన ఉంది. నాతో పాటు వచ్చిన వైసీపీ నేతలతో టీడీపీ కార్యకర్తలు కలసి పనిచేస్తారు, సమస్య ఉంటే కలసి కూర్చుని మాట్లాడుకుందాం. రాబోయే తరానికి లోకేష్ దిక్సూచిగా ఉంటారు. కుప్పంను ఎలా చూస్తున్నారో గన్నవరంను కూడా చంద్రబాబు, లోకేష్ అలాగే చూడాలని యార్లగడ్డ కోరారు. టిడిపిలో చేరిన వైసిపి నాయకులుయువనేత లోకేష్ సమక్షంలో వైసిపి ముఖ్యనేతలు టిడిపిలో చేరారు. పసుపుకండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గన్నవరం మాజీ ఎంపీపీ తుల్లిమిల్లి ఝాన్సీ, వైస్ ఎంపీపీ సుధీర్, గన్నవరం ఎంపీటీసీలు రంగారావు, మద్దినేని వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీసీటీ కోటిరెడ్డి, కో-ఆపరేటివ్ అధ్యక్షుడు గొండిశివ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తగరం కిరణ్, ప్రసాదంపాడు అధ్యక్షులు గూడవల్లి శ్రీనివాస్, గన్నవరం నియోజకవర్గ ప్రచారకర్త విజయారావు, రామవరప్పాడు మాజీ ఉపాధ్యక్షులు కొల్లా ఆనంద్, గన్నవరం మహిళా అధ్యక్షురాలు బాడుగ ఝాన్సీ, నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పరసా కిరణ్ కుమార్, కాసరనేని రంగబాబు, కోపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ పద్మప్రియ, రామవర్పాడు వార్డు మెంబర్లు, కొంగన రవి, బి.సురేష్, ఆజాద్ సహా 120 మంది క్రియాశీలక నేతలు, వారి అనుచరులు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీఎంపిలు కొనకళ్ల నారాయణ, కంభంపాటి రామ్మోహన్, మాజీమంత్రులు దేవినేని ఉమా, నెట్టెం రఘురామ్, కొల్లు రవీంద్ర, టిడిపి పొలిట్ బ్యూరోడ సభ్యుడు బోండా ఉమ, బచ్చుల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# బండి ప్లాన్ వర్కౌటవుతుందా....

**విజయవాడ, ఆగస్టు 23:**

లంగాణ బిజెపి మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ ఏపీ పై ఫోకస్ పెట్టారు. తెలంగాణలో పార్టీని ఉరుకులు పరుగులు పెట్టించిన ఆయనను హై కమాండ్ పక్కన పెట్టిన సంగతి తెలిసిందే. దీనిపై పార్టీ శ్రేణులనుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం కావడంతో ఆయనను జాతీయ కార్యవర్గంలోకి తీసుకున్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేశారు. ఏపీ బాధ్యతలు ఆయనకు కట్టబెడతారని ప్రచారం జరుగుతోంది. జాతీయ ప్రధాన కార్యదర్శులకు ఏదో ఒక రాష్ట్ర బాధ్యతలు అప్పగించడం బిజెపిలో ఆనవాయితీగా వస్తోంది. ఏపీ బిజెపి ఇన్చార్జిగా కేరళకు చెందిన కేంద్రమంత్రి మురళీధరన్ బాధ్యతలు చేపడుతున్నారు. సహ ఇన్చార్జిగా సునీల్ దియోధర్ ఉండేవారు. అయితే ఇటీవల ప్రకటించిన కార్యవర్గంలో సునీల్ దియోధర్ ను తప్పించారు. అటు మురళీధరన్ సైతం తనకు ఏపీ ఇన్చార్జి బాధ్యతలు నుంచి తప్పించాలని కోరినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జాతీయ కార్యవర్గంలో చోటు దక్కించుకున్న బండి సంజయ్ ను ఏపీకి నియమించనున్నట్లు వార్తలు వచ్చాయి. అందుకు తగ్గట్టుగానే సంజయ్ ఏపీ పై ప్రత్యేక ఫోకస్ పెట్టడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోంది. తాజాగా ఓటర్ చేతన్ మహావియన్ కార్యక్రమాన్ని విజయవాడలో నిర్వహించారు. బిజెపి క్రియాశీలక నాయకులు హాజరయ్యారు. వారిని ఉద్దేశించి వర్చువల్



విధానంలో బండి సంజయ్ మాట్లాడారు. ఏపీలో జగన్ సర్కార్ తీరుపై మండిపడ్డారు. వైసిపి మరోసారి గెలిచే ఛాన్స్ లేదని చెప్పుకొచ్చారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో పదివేలకు పైగా నకిలీ ఓట్లను చేర్చేందుకు వైసీపీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఈ విషయంపై సీరియస్ గా ఉన్న కేంద్ర ఎన్నికల సంఘం అనంతపురం జడ్పీ సీఈఓ ను సస్పెండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గంజాయి విక్రయాలు,ఇసుక దందా, భూకబ్జాలు ఏపీలో పెరుగుతున్నాయని ఆరోపించారు. అటు జనసేన పవన్ కళ్యాణ్ విషయంలో వైసీపీ సర్కార్ వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. బండి సంజయ్ దూకుడుగా వ్యవహరిస్తారు. అదే దూకుడు తనం ఏపీలో పార్టీ బలోపేతానికి ఉపయోగపడుతుందని హై కమాండ్ భావిస్తోంది. అందుకే బండి సంజయ్ కు ఏపీ బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. జనసేనతో పొత్తులు, వైసీపీ సర్కార్ పై దూకుడు కెళ్లే క్రమంలో సంజయ్ అయితేనే సరైన నేత అని ఢిల్లీ పెద్దలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. బండి సంజయ్ను ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా ఏపీ బీజేపీ ఇన్చార్జిగా ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి

### కరుణాకరరెడ్డి టార్గెట్

టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన భూమన కరుణాకర్ రెడ్డి ని సైతం బండి సంజయ్ విడిచిపెట్టలేదు " కొత్తగా నియమితులైన టిటిడి చైర్మన్ ఎవరండీ? ఆయన బిడ్డ పెళ్లి క్రైస్తవ ఆచార పద్ధతిలో చేసిన మాట నిజం కాదా? నేను నాస్తికుడు అని ఆయన గతంలో చెప్పలేదా? ఆయన రాడికల్ కాదా? ఇంకా సిగ్గు లేకుండా తిరుమల లో అడవులు ఉన్న విషయమే తెలియదని టీటీడీ చైర్మన్ చెబుతున్నారట. ఆయనకు పుష్ప సినిమా చూపించాలేమో? అంటూ బండి సంజయ్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అయితే కొత్తగా వైసిపి నేతలకు బిజెపి భయం పట్టుకుంది. ఎన్నికల సమీపించేసరికి బిజెపి తమపై దూకుడు పెంచుతుంది అన్న భయం వారిని వెంటాడుతోంది. ముఖ్యంగా బండి సంజయ్ ఏపీ బీజేపీ ఇన్చార్జిగా నియమితులవుతారని ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో అధికార బీఆర్ఎస్ కు చుక్కలు చూపించారు. విధానపరమైన విమర్శలు చేయడంలో సంజయ్ ముందుంటారు. ఇప్పుడు ఏపీలో ఆయన ఇన్చార్జిగా నియమితులైతే బిజెపి నుంచి విమర్శలు దాడి పెరిగే అవకాశం ఉంటుందని వైసీపీ అంచనా వేస్తోంది.

# అక్కడ అలా...ఇక్కడ ఇలా

**హైదరాబాద్, ఆగస్టు 23:**

తెలంగాణలో నీటి పారుదల సౌకర్యం పెరగడంతో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతోంది. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే తెలంగాణలోనే వరి సాగు విస్తీర్ణం అధికంగా పెరిగింది. పంటల ఉత్పత్తి కూడా అధికమవుతోంది. వరి, నూనె గింజల సాగు కూడా పెరిగింది. గతంతో పోలిస్తే రెండు పంటల సాగు విస్తీర్ణం 4.65 లక్షల హెక్టార్లు పెరిగింది. కాగా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పంటల సాగు విస్తీర్ణం గతంతో పోలిస్తే తగ్గిపోయింది. ఏకంగా 7.01 లక్షల కేంద్ర వ్యవసాయ శాఖ హెక్టార్ల మేర తగ్గిపోయింది. కేంద్ర వ్యవసాయ శాఖ విడుదల చేసిన గణాంకాల ఆధారంగా ఈ విషయం వెల్లడైంది. ఈ నెల 18వ తేదీ వరకు సేకరించిన గణాంకాలను వ్యవసాయ శాఖ అధికారులు తాజాగా వెల్లడించారు. తెలంగాణలో ఈ వానాకాలం(ఖరీఫ్) సీజన్‌లో తెలంగాణలో రెండు పంటల సాగు విస్తీర్ణం గతంతో పోలిస్తే 4.65 లక్షల హెక్టార్ల మేర పెరిగింది. నాలుగు పంటల సాగు 1.92 లక్షల హెక్టార్ల మేర తగ్గింది. తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం రాష్ట్రంలో వరి, నూనెగింజల సాగు రెండేళ్ల కంటే ఈ ఏడాది పెరిగినట్లు అధికారులు తెలిపారు. గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే వరి 4.42 లక్షల హెక్టార్లు, నూనెగింజలు 0.23 లక్షల హెక్టార్ల మేర పెరిగినట్లు వెల్లడించారు. పప్పు దినుసులు, చిరుధాన్యాలు, చెరకు, పత్తి సాగు కాస్త తగ్గింది. దేశ వ్యాప్తంగా వరి సాగు విస్తీర్ణం 15 లక్షల హెక్టార్ల మేర పెరగగా.. అందులో 30 % వాటా తెలంగాణదే. ఇందులో తెలంగాణ దేశంలోనే మెదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో బిహార్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్‌లు ఉన్నాయి. రాష్ట్రంలో గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే పప్పు దినుసుల సాగు 0.37, చిరుధాన్యాలు 0.01, చెరకు 0.08,పత్తి 1.46 లక్షల హెక్టార్ల మేర తగ్గింది. పప్పు దినుసుల సాగు అయిదేళ్ల కనిష్ఠానికి పడిపోయింది. కంది, మినుములు, పెసల సాగు విస్తీర్ణం బాగా తగ్గింది. చిరుధాన్యాల సాగు గత రెండేళ్ల కంటే తగ్గింది. చెరకు సాగు గత ఏడాది కంటే తగ్గింది. పత్తి గత మూడేళ్ల కంటే తగ్గింది. మొక్కజొన్న పరిస్థితి గత ఏడాది కంటే కాస్త మెరుగ్గా ఉంది. ఏపీలోసాగు విస్తీర్ణం గతం కన్నా తగ్గింది. ప్రస్తుత వానాకాలం (ఖరీఫ్)లో పంటల సాగు విస్తీర్ణం గతంతో పోలిస్తే 7.01 లక్షల హెక్టార్ల మేర తగ్గిపోయింది. తాజాగా విడుదలైన గణాంకాల ప్రకారం గత ఏడాదితో పోలిస్తే వరి సాగు విస్తీర్ణం 1.53 లక్షల హెక్టార్లు తగ్గింది. పప్పు దినుసులు 0.45, చిరుధాన్యాలు 0,17 , నూనె గింజలు 2.66, చెరకు 0.10, పత్తి 2.10 లక్షల హెక్టార్ల మేర తగ్గినట్లు వెల్లడైంది. రాష్ట్రంలో వరి విస్తీర్ణం అయిదేళ్ల కనిష్ఠానికి పడిపోయింది. ఏకంగా 2.72 లక్షల హెక్టార్ల సాగు విస్తీర్ణం తగ్గింది. అదే విధంగా కంది 0.52, మినుములు 0.08, పెసలు 0.07, నూనె గింజలు 2.42, వేరు సెనగ 2.38, నువ్వులు 0.11, పత్తి 1.24 లక్షల హెక్టార్ల విస్తీర్ణం తగ్గిపోయింది. పొద్దుతిరుగుడు విస్తీర్ణం గత రెండేళ్ల కంటే 0.04 లక్షల హెక్డార్లు పడిపోయింది. ఆముదం సాగు మాత్రం సాధారణం కంటే కాస్త పెరిగింది.

# నారా లోకేష్ యాత్రతో జోష్...

**విజయవాడ, ఆగస్టు 23:**

నారా లోకేష్ పరిణితి చెందారా? పాదయాత్రతో నాయకత్వాన్ని పటిష్టరుచుకున్నారా? టిడిపికి మూడో తరం నాయకుడు దొరికాడని కేడర్ భావిస్తోందా? చంద్రబాబు తరువాత పార్టీని లీడ్ చేయగలడా? ఏపీ పొలిటికల్ సర్కిల్ లో నారా లోకేష్ పై జరుగుతున్న చర్చ ఇది. 2014 ఎన్నికల తర్వాత రాజకీయ అరంగేట్రం చేసిన లోకేష్ తొలుత ఎమ్మెల్సీ అయ్యారు. తరువాత మంత్రి బాధ్యతలు చేపట్టారు. 2019 ఎన్నికల్లో ప్రత్యక్షంగా బరిలో దిగి ఓటమి చవిచూశారు. ప్రస్తుతం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి పాదయాత్ర చేస్తున్నారు. దాదాపు ఏడు నెలల్లో 2500 కిలోమీటర్ల మైలురాయిని పూర్తి చేశారు. పాదయాత్ర అనుకున్న స్థాయిలో సక్సెస్ జరగడం లేదన్న టాక్ ఉంది. అయితే టిడిపి శ్రేణులు మాత్రం ఒక రకమైన ఆలోచనతో ఉన్నాయి. చంద్రబాబు తర్వాత తమకు ఒక నాయకుడు దొరికాడని భావిస్తున్నాయి. నిజానికి పాదయాత్రకు ముందు లోకేష్ లో మైనస్ లే అధికం. వాటన్నింటినీ ఎలా అధిగమిస్తారా అన్న ఆందోళన క్యాడర్ లో ఉండేది. ముఖ్యంగా లోకేష్ కు మాస్ ఇమేజ్ లేదు. నాయకత్వ లక్షణాలు లేవు. అధికారంలో ఉండి.. సిట్టింగ్ మంత్రి అయి ఉండి.. సీఎం తనయుడు అయి ఉండి గత ఎన్నికల్లో ఓటమి చవిచూశారు. దీంతో ఆయన ఒక నాయకుడే కాదన్న రేంజ్ లో విపక్షం ప్రచారం చేసింది. ఈ తరుణంలో పాదయాత్ర చేసిన ఆయనపై ఒక టాక్ నడిచింది. అసలు లోకేష్ పాదయాత్ర చేయగలరా? మధ్యలో ఆపేస్తారా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. కానీ ఇటువంటి వాటిని



అధిగమించి ముందుకు సాగుతున్నారు లోకేష్. 185 రోజులు పాటు పాదయాత్ర చేసి తనపై ఉన్న అనుమానాలను పటాపంచలు చేశారు. లోకేష్ పాదయాత్ర ద్వారా ఏపీ ప్రజలకు దగ్గరయ్యారో లేదో చెప్పలేం కానీ.. టిడిపి శ్రేణులకు మాత్రం భావి నాయకుడిగా కనిపించారు. వారి బలమైన నమ్మకాన్ని పొందగలిగారు. క్షేత్రస్థాయిలో లోకేష్ పార్టీ పై పట్టు సాధించారు. రేపు టిడిపి అధికారంలోకి వస్తే.. చంద్రబాబు పట్టించుకుంటారో లేదో కానీ.. లోకేష్ తమకు అండగా నిలుస్తారని భావిస్తున్నారు. అటు పార్టీలో పనిచేస్తున్న నాయకుల వ్యవహార శైలిని సైతం తన పాదయాత్ర ద్వారా లోకేష్ స్టడీ చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు గుర్రాలను సిద్ధం చేస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలో ఇప్పుడున్న నాయకులకు ప్రత్యామ్నాయంగా కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్నారు. గతంలో లోకేష్ ను తక్కువ చేసిన సీనియర్ల సైతం.. ముక్కున వేలేసుకునేలా చేయడంలో సక్సెస్ అయ్యారు. ఒక్క మాటలో చెప్పాలంటే తన నాయకత్వ లక్షణాలను మరింత అభివృద్ధి చేసుకున్నారు. ఎన్టీఆర్ తరహాలో మాస్ ఇమేజ్ కు లోకేష్ ప్రయత్నిస్తున్నారు. అందులో కొంత వరకు సక్సెస్ అయ్యారు. చంద్రబాబులో మాస్ ఇమేజ్ లేదు. వ్యూహ కర్తగాను, పాలనా దక్షుడిగాను చంద్రబాబు గుర్తింపు పొందారు. ఇప్పుడు లోకేష్ సైతం అటు వ్యూహకర్తగాను, ఇటు మాస్ ఇమేజ్ ని తెచ్చుకునే ప్రయత్నంలో ఉన్నారు. దీనికి తోడు ఆయన మాట తీరు మారింది. సమయస్ఫూర్తిగా చెబుతున్న సమాధానాలు ఆకట్టుకుంటున్నాయి. పాదయాత్రలో ఎన్నో అడ్డంకులు వచ్చినా.. సమయస్ఫూర్తి ప్రదర్శించి ముందుకు సాగారు. ప్రసంగ శైలి కూడా గతానికి భిన్నంగా ఉంది. గతంలో మాట్లాడేందుకే ఇబ్బంది పడేవారు. ఇప్పుడు మాటల్లో రాటుదేలారు. ఇలా ఎలా చూసుకున్నా లోకేష్ లో స్పష్టంగా కనిపిస్తోంది. ఇంకా దాదాపు 1500 కిలోమీటర్లు నడవాల్సి ఉంది. ఈ క్రమంలో ఆయన నాయకత్వ లక్షణాలు మరింత మెరుగుపరుచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి

# భారత్ కు అమెరికా అధ్యక్షుడు...

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:**

జీ20 దేశాల అధ్యక్ష బాధ్యతలను భారత్ నిర్వర్తిస్తోంది. భారత్ నేతృత్వాన సెప్టెంబర్‌లో జీ20 దేశాధినేతల సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలోనే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ భారత్‌తో 4 రోజుల పాటు పర్యటించనున్నారు. అమెరికా వైట్‌హౌస్ జాతీయ భద్రతా సలహాదారు జేక్ సల్లివన్ తెలిపారు. జీ20 దేశాల మధ్య జరిగే శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సెప్టెంబర్ 7 నుంచి 10వ తేదీల్లో భారత్‌లో పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఆయన భారత్‌తో ద్వైపాక్షిక సమావేశాలను కూడా జరుపుతారని సల్లివన్ తెలిపారు. అయితే దాని గురించి ఎలాంటి వివరాలను ఇంకా వెల్లడించలేదు. అమెరికా అధ్యక్షుడిగా జో బైడెన్ భారత్‌కి రావడం ఇదే తొలి సారి కావడం విశేషం. మరో వైపు 2026లో జీ20 సమ్మిట్‌కు అమెరికా ఆతిథ్యం ఇవ్వనుంది. ఇక సెప్టెంబరులో ఇండోనేషియాలో జరిగే ఆసియన్ సదస్సుకు అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ విడిగా హాజరవుతారని కూడా సల్లివన్ తెలిపారు. జీ20 సమ్మిట్‌లో బైడెన్ బ్యాంకుల ఆధునీకరణ డెవలప్‌మెంట్‌పై ప్రధానంగా చర్చిస్తారని సల్లివన్ వెల్లడించారుఇదిలా ఉండగా, జీ20 సమ్మిట్ నేపథ్యంలో సెప్టెంబర్ 8-10 తేదీలను ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించే ప్రతిపాదనకు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం ఆమోదం తెలిపినట్లు అధికారులు తెలిపారు. సీఎం ఆమోదించిన ప్రతిపాదన ప్రకారం, న్యూఢిల్లీ పోలీసులు జిల్లా పరిధిలోని బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలతో సహా అన్ని రకాల వాణిజ్య, వ్యాపార సంస్థలు సెప్టెంబర్ 8 నుంచి 10 వరకు మూసివేయబడతాయి.

# ప్రతిపక్షాలే లక్ష్యంగా కేసీఆర్ అడుగులు

**ఖమ్మం, ఆగస్టు 23:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం పట్టణం జనరల్ అసెంబ్లీ స్థానం. ఇక్కడ భారతీయ జనతా పార్టీకి జిల్లా అధ్యక్షుడిగా కోనేరు చిన్ని అలియాస్ కోనేరు సత్యనారాయణ కొనసాగుతున్నారు ఒకేసారి 115 మంది అభ్యర్థుల పేర్లు ప్రకటించి సంచలనం సృష్టించిన ముఖ్యమంత్రి కేసీఆర్.. అదే దూకుడును కొనసాగిస్తున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. నిన్న సాయంత్రం దాకా అభ్యర్థుల పేర్లు ప్రకటించి హడావిడి సృష్టించిన ఆయన.. సాయంత్రం ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. ఇందులో భాగంగానే భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిని తన వద్దకు పిలిపించుకున్నారు. తనదైన ఓటు రాజకీయాలకు తెరదీశారు. అంతేకాదు ఎన్నికలకు ముందు కొత్తగూడెం కమలం పార్టీలో కల్లోలం సృష్టించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం పట్టణం జనరల్ అసెంబ్లీ స్థానం. ఇక్కడ భారతీయ జనతా పార్టీకి జిల్లా అధ్యక్షుడిగా కోనేరు చిన్ని అలియాస్ కోనేరు సత్యనారాయణ కొనసాగుతున్నారు. కోనేరు చిన్ని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వియ్యంకుడు గరికపాటి వెంకటరావుకు దగ్గర బంధువు. తెలుగుదేశం పార్టీ నుంచి భారతీయ జనతా పార్టీలోకి వచ్చేముందే కొత్తగూడెం స్థానంపై చిన్ని కన్నవేశారు. భారతీయ జనతా పార్టీ అధిష్టానం కూడా దీనికి ఓకే చెప్పింది. అయితే భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలతో పొసగని కోనేరు చిన్ని అంటి ముట్టనట్టే ఉంటున్నారు. పైగా పార్టీ కార్యవర్గాన్ని కలుపుకోకుండానే ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అయినప్పటికీ ఆయన వ్యవహార శైలి మీద భారతీయ జనతా పార్టీ పెద్దగా యాక్షన్ ఏమీ తీసుకోలేదు. అయితే తాజాగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గానికి వనమా వెంకటేశ్వరరావు పేరును వెల్లడించారు. వనమా వెంకటేశ్వరరావు బీసీ సామాజిక వర్గానికి చెందడంతో.. బిజెపి కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికే టికెట్ ఇస్తుందని పార్టీలోని కీలకవర్గాలు చెప్పడంతో కోనేరు చిన్ని తన దారి తాను చూసుకున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలోనే భారత రాష్ట్ర సమితికి చెందిన కొంతమంది కీలక నాయకులతో సంప్రదింపులు జరిపారని, వారు ఓకే చెప్పడంతో కోనేరు చిన్ని ప్రగతి భవన్ వైపు వెళ్లారని సమాచారం. నిన్న అభ్యర్థుల ప్రకటన తర్వాత ముఖ్యమంత్రి తో సాయంత్రం కోనేరు చిన్ని భేటీ అయ్యారని తెలుస్తోంది. ఈ సందర్భంగా ఆమె ఆయనకు కేసీఆర్ నుంచి బలమైన హామీ లభించిందని భారత రాష్ట్ర సమితి వర్గాలు అంటున్నాయి. అయితే ప్రస్తుతం కొత్తగూడెం టికెట్ వనమా వెంకటేశ్వరరావుకు కేటాయించిన నేపథ్యంలో కోనేరు చిన్ని కి ఎటువంటి పదవి ఇస్తారు అనే సంశయం అందరిలోనూ ఉంది. ఈ స్థానం నుంచి బీసీ సామాజిక వర్గానికి చెందిన కుంచే వెంకట రంగా కిరణ్ కు భారతీయ జనతా పార్టీ టికెట్ కన్ఫర్మ్ చేసిందని సమాచారం. బీసీ సామాజిక వర్గంలో ఈయనకు మంచి పేరు ఉండటంతో భారతీయ జనతా పార్టీ ఆయన వైపు మొగ్గు చూపిందని తెలుస్తోంది. ఇప్పటికే ఈయన ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కొత్తగూడెం ప్రజల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ఎటువంటి వివాదాలు లేని వ్యక్తి కావడంతో తన గెలుపు సులభం అవుతుందని రంగా కిరణ్ భావిస్తున్నారు. రంగా కిరణ్ కు టికెట్ ఇచ్చేందుకు అధిష్టానం ఓకే చెప్పిన నేపథ్యంలోనే కోనేరు చిన్ని గులాబీ కండువా కప్పుకునేందుకు సిద్ధమయ్యారని తెలుస్తోంది.

# విచారణకు పిలిచారని ఆత్మహత్య

**కర్నూలు ఆగస్టు 23**

కర్నూలు జిల్లాలో విషాధం చోటు చేసుకుంది. ఎన్ఐఏ అధికారులు మూడు సార్లు విచారణకు పిలిచారనే మనస్తాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇదే విషయాన్ని ఆయన భార్య వెల్లడించింది. కర్నూలు జిల్లా కేంద్రంలోని గడ్డవీధిలో నివాసం ఉండే 42 ఏళ్ల షేక్ అబ్దుల్లా మంగళవారం రోజు ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డారు. అయితే ఈయనకు గతంలో నిషేధించిన పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ)తో సంబంధం ఉండేది. ఈక్రమంలోనే అబ్దుల్లాను జాతీయ దర్యాప్తు సంస్థ ఇప్పటికే రెండు సార్లు విచారణకు పిలిచింది. జులై 10వ తేదీ, 16వ తేదీలలో విచారణ కోసం పిలవగా.. అబ్దుల్లా వెళ్లారు. రాత్రి హైదరాబాద్‌లో విచారణ నిమిత్తం అబ్దుల్లాకు ఎన్ఐఏ నుంచి మరోసారి కాల్ వచ్చింది. అతనికి ఫోన్ వచ్చిన తర్వాత చాలా బాధ పడ్డారని, తీవ్ర మనస్తాపానికి గురయ్యారని ఆయన భార్య చెప్పింది. ఈక్రమంలోనే తాను అతడిని ఓదార్చానని చెప్పింది. రాత్రి సమయం కావడంతో పడుకుంటానని వెళ్లిన అబ్దుల్లా.. తెల్లవారేసరికి ఆత్మహత్య చేసుకున్నాడు. తన ఇంటి పైకప్పుకు ఉరివేసుకుని చనిపోయాడు. అబ్దుల్లా భార్య ఫిర్యాదు మేరకు కర్నూలు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంగళవారం ఆయన అంత్యక్రియలు పూర్తయ్యాయి.

# అనకాపల్లి నుంచే పోటీ

**విశాఖపట్టణం, ఆగస్టు 23**

ఏపీలో ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉంది.. కానీ.. అధికార పార్టీ వైసీపీ, ప్రతిపక్ష పార్టీలు టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఒకటంటే రెండంటాం.. రెండంటే.. మూడంటాం.. అంటూ విమర్శల మీద విమర్శలు చేసుకుంటున్నాయి. రోజుకో విషయం తెరపైకి వచ్చి రాజకీయ రచ్చకు కారణమవుతోంది. ఈ తరుణంలో సీట్ల విషయంలో కూడా పలు ఊహాగానాలు మొదలవ్వడం.. నేతల మధ్య మరింత విమర్శలకు కారణమవుతోంది. ఈ క్రమంలో అధికారపార్టీ వైఎస్ఆర్‌సీపీ నేత, మంత్రి గుడివాడ అమర్‌నాథ్.. ఎక్కడనుంచి పోటీ చేస్తారన్న విషయంపై కీలక ప్రకటన చేశారు. సొంత ఇలాఖా అనకాపల్లిలో మాట్లాడిన మంత్రి అమర్‌నాథ్.. పోటీ విషయంతోపాటు చేసిన పలు కీలక కామెంట్స్ రాజకీయ చర్చకు దారితీశాయి. వచ్చే ఎన్నికల్లో అనకాపల్లి నుంచే మళ్లీ పోటీ చేస్తానని గుడివాడ అమర్‌నాథ్.. కార్యకర్తలకు ఫుల్ క్లారిటీ ఇచ్చారు.

## తుపాకీ మిస్ ఫైర్ ..హెడ్ కానిస్టేబుల్ మృతి

**హైదరాబాద్**

హైదరాబాద్ పాత బస్తీ లని హుస్సేనీ ఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదవశాత్తు పోలీసు తుపాకీ మిస్ ఫైర్ అయింది. కబుతర్ ఖాన ప్రాంతంలో పికెట్లో విధులు ముగించుకొని పడుకునే క్రమంలో భూపతి విక్రమ్ అనే హెడ్ కానిస్టేబుల్ తన చేతిలోని తుపాకీ మిస్ ఫైర్ అయింది. దాంతో శ్రీకాంత్ కు తీవ్ర గాయాలయ్యాయి. తోటి పోలీసులు క్షతగాత్రుడిని వెంటనే ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతిచెందారు. అంతకుముందు ఘటనా స్థలాన్ని దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య పరిశీలించారు..

## దొంగగా మారిన మాజీ కానిస్టేబుల్

**విజయనగరం**

విజయనగరం పట్టణ పరిధిలో 12 ఇండ్లలో దొంగతనాలకు పాల్పడిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుని వద్దనుంచి 27 తులాల బంగారు ఆభరణాలు, 6 కిలోల వెండిని స్వాధీనం చేసుకున్నట్లు విజయనగరం డిఎస్పీ ఆర్. గోవింద రావు మీడియా సమావేశంలో తెలిపారు.మెంటాడ మండలానికి చెందిన కె. శ్రీనివాసరావు గతంలో సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్ గా 10 సంవత్సరాలు పనిచేసి, ఉద్యోగం మానేసి, చెడు వ్యసనాలను అలవాటు పడ్డాడు.

## లోవకొత్తూరులో యనమల దివ్య పర్యటన

**తుని**

రాష్ట్ర సర్వతో ముఖభివృద్ధికి తెలుగు దేశం పార్టీని గెలిపించండని టీడీపీ నాయకురాలు యనమల దివ్య పిలుపునిచ్చారు. వైఎస్ ఆర్ ప్రభుత్వ పాలకుల నిర్వాహకంతో రాష్ట్ర పరిపాలన కావున రాష్ట్ర అభివృద్ధిలోకి రావాలంటే తెలుగుదేశం పార్టీని అందరు గెలిపించాలని యనమల దివ్య కోరడం జరిగింది ఈరోజు మీ ఇంటికి దివ్య కార్యక్రమం తుని మండలం లోవకొత్తూరు గ్రామంలో జన ప్రభంజనంతో ముందుకు సాగింది తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి యనమల కృష్ణుడు పార్టీ శ్రేణులతో కలిసి నియోజకవర్గం ఇంచార్జి యనమల దివ్య లోవకొత్తూరు గ్రామంలో పర్యటించడం జరిగింది ప్రజలు అడుగడుగునా నిరాజనాలు పలికారు మంగళహారతులతో మహిళలు బ్రహ్మరథం పట్టారు తమ ముద్దుబిడ్డ దివ్యను గెలిపించుకుంటామని నినాదాలతో మారుమోగించారు

## ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట

**శ్రీకాకుళం**

ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు.శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం వెంక టాపురం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంనూ తన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి ఎంతో చరిత్ర ఉందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందించడానికి ఎన్నో అవస్థలు పడేవారని , ఆ ఇబ్బందులు తొలగి పోయాయని అన్నారు.

## ముగ్గురిని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

**వనపర్తి**

డ్రైవర్ అజాగ్రత్తతో ఆర్టీసీ బస్సు రోడ్డుపై నిలుచున్న ముగ్గురు వ్యక్తులను ఢీ కొట్టింది. ఘటన కొత్తకోట మండలలోని కానాయపల్లి గ్రామ స్టేజి దగ్గర చోటు చేసుకుంది.

బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో ఆత్మకూరు నుండి వనపర్తి వెళుతున్న ఆర్టీసీ బస్సు బుగ్గపల్లి తండాకు చెందిన సేవ్య నాయక్, మల్లేష్ , అనిల్ లను ఢికొట్టింది. వారంతా రోడ్డు పక్కన మాట్లాడుకుంటుండగా ప్రమాదం జరిగింది. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.

ఈ ఘటనలో సేవ్యా నాయక్ కుమారుడైన మల్లేష్ నాయక్కు కాలు విరిగిపోయింది. ప్రమాదం జరగగానే బస్సు డ్రైవర్ పారిపోయినట్లు సమాచారం. క్షతగాత్రులను 108 అంబులెన్స్లో వనపర్తి జిల్లా ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ తాగిన మత్తులో వున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు

## దొంగ ఓట్లు తీయమని చెప్పాను

**ఒంగోలు**

దొంగ ఓట్ల విషయంలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్న వేళ దొంగఓట్లపై మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సన్సేషనల్ కామెంట్స్ చేశారు. ఒంగోలు నియోజకవర్గంలో దొంగ ఓట్లు తొలగించాలని అధికారులకు దండం పెట్టి చెప్పానని మాజీమంత్రి బాలినేని తెలిపారు. ధైర్యం ఉంటే ఏ పార్టీ వారైనా వచ్చి దొంగ ఓట్లు తీసేయించే కార్యక్రమం చేపట్టాలన్నారు. గతంలో డబుల్ ఎంట్రీలు చేయించి దొంగ ఓట్లు చేర్పించారన్నారు.. గత ప్రభుత్వ హాయాంలో పదిహేను వేల దొంగ ఓట్లు చేర్పించారని.. సర్వే చేయించి మొత్తం తీసేయాలని అధికారులను ఆదేశించానని మాజీమంత్రి బాలినేని తెలిపారు..

## ముదిరాజులు అరెస్ట్

**సంగారెడ్డి**

బీఆర్ఎస్ పార్టీ నీలంమధు ముదిరాజ్ కి పఠాన్ చేరు ఎమ్మెల్యే టికెట్ కేటాయించలేదని ముదిరాజులు బుధవారం నాడు సంగారెడ్డి జిల్లా జిన్నారంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను తగలపెట్టారు. సీఎం కేసీఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు. అందోళనకారులును జిన్నారం పోలీసులు అరెస్ట్ చేసారు. సీఎం కేసిఆర్ మెదక్ పర్యటనలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పఠాన్ చేరు నియోజకవర్గ పరిధిలో నీలం మధుకి మద్దతు తెలుపుతున్న ముదిరాజులను ముందస్తుగా అరెస్టులు చేసారు.

# విశాఖ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా జేడీ

**విశాఖపట్టణం, ఆగస్టు 23:**



సీబీఐ మాజీ జేడీ లక్ష్మినారాయణ విశాఖపట్నం లోక్ సభ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. నందిగామలో ఓ ప్రైవేటు స్కూల్ కార్యక్రమంలో పాల్గన్న ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో పార్టీలు, కులాల కంటే పోటీ చేసే అభ్యర్థులను చూసే ప్రతి ఒక్కరు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు వినియోగించుకోకపోతే వారిపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరుతానన్నారు. గత ఎన్నికల్లో జనసేన పార్టీ నుంచి పోటీ చేశారు. అయితే సానుకూల ఫలితం రాలేదు. తర్వాత విశాఖ కేంద్రంగానే రాజకీయాలు చేస్తున్నారు. పవన్ కల్యాణ్ మళ్లీ సినిమాలు చేస్తున్నారన్న కారణంగా జనసేన పార్టీకి గుడ్ బై చెప్పారు. ఇటీవల పవన్ విషయంలో సానుకూలంగా ఉన్నప్పటికీ జనసేన పార్టీలో చేరలేదు. ఇప్పటి వరకూ జేడీ లక్ష్మినారాయణ చాలా పార్టీల్లో చేరుతారన్నప్రచారం జరిగింది. మొన్నటి వరకూ విశాఖ నుంచి పోటీ చేస్తానని ఏ పార్టీ నుంచి అన్నది మాత్రం తర్వాత చెబుతానని అంటున్నారు. ఏ పార్టీలో కుదరకపోతే ఇండిపెండెంట్ గా అయినా పోటీ చేస్తానని అంటున్నారు. విశాఖలో స్టీల్ ప్లాంట్ ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటున్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై న్యాయపోరాటం కూడా చేస్తున్నారు. రెండు వేల నోట్లను ఆర్బీఐ ఉపసంహరించినప్పుడు .. చంద్రబాబు చేసిన సూచనలు అమలు చేయాలన్న చేసిన ప్రకటన వైరల్ అయింది. అప్పుడు టీడీపీలో చేరుతారా అన్న చర్చ ప్రారంభణయింది. ఆ తర్వాత ఇంతకు ముందే చుక్కల భూముల విషయంలో సీఎం జగన్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని జగన్ నూ ప్రశంసించారు. అప్పుడు కూడా ఇదే చర్చ జరిగింది. వైసీపీలో చేరుతారా అన్న అభిప్రాయాలు వినిపించాయి. అంతకు ముందు స్టీల్ ప్లాంట్ బిడ్‌లో పాల్గొనాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించినప్పుడు బీఆర్ఎస్ చీఫ్ పైనా ప్రశంసలు కురిపించారు. బీఆర్ఎస్ లో చేరే విషయంలో చర్చలు జరిగాయని అప్పటికే ప్రచారం జరగడంతో ఇక బీఆర్ఎస్ లో చేరడం లాంఛనమే అనుకున్నారు. కానీ అన్ని పార్టీలనూ లక్ష్మినారాయణ పొగుడుతున్నారు కానీ..ఎవర్నీ విమర్శించడం లేదు. పవన్ కల్యాణ్ సినిమాలు చేయనని చెప్పారని.. పార్టీని వదిలేసి సినిమాలు చేస్తున్నందున తాను జనసేనకు రాజీనామా చేశానని గతంలో ప్రకటించారు . చివరికి ఏ పార్టీలో చేరకుండా ఇండిపెండెంట్ గా పోటీ చేయాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. నిజానికి జేడీ లక్ష్మినారాయణ పార్టీలో చేరడానికి ఆసక్తి చూపిస్తే టీడీపీ, జనసేన, బీజేపీ తో పాటు వైసీపీ కూడా రెడీగానే ఉంటుంది. అయితే వైసీపీలో ఆయన చేరలేరు. టీడీపీలో చేరితే విశాఖ టిక్కెట్ ఇవ్వరు. వేరే ఎక్కడైనా సర్దుబాటు చేస్తారు. కానీ విశాఖ నుంచే పోటీ చేస్తానని ఆయనంటున్నారు. జనసేన పార్టీకి రాజీనామా చేసినందున.. మళ్లీ జనసేన పార్టీ నేతలు ఆయనను ఆహ్వానించడం లేదు.. జేడీనే తాను చేరుతానని వెళ్లలేకపోతున్నారు. ఇక బీజేపీలో చేరేందుకు జేడీ ఆసక్తిగా లేరు. ఎన్నికలకు ముందు ఏమైనా పరిణామాలు జరిగి ఏదో ఓ పార్టీ టిక్కెట్ ఇస్తే సరి లేకపోతే..ఆయన స్వతంత్రంగానే పోటీ చేస్తారని భావిస్తున్నారు.

# పోలీస్ స్టేషన్ లోనే ఉంటామంటున్న జంట

**ఒంగోలు, ఆగస్టు 23:**

ప్రేమకు కులం, మతం, పేదరికం, డబ్బు ఏదీ అడ్డు కాదు.. ఇంకా చెప్పుకోవాలంటే ప్రేమకు వయసు కూడా అడ్డు రాదు. మనం ఎన్నో సందర్భాల్లో చూస్తూనే ఉన్నాం. వయసులో ప్రమేయం లేకుండా23 ఏళ్ల యువతి 60 ఏళ్ల వ్యక్తిని పెళ్లి చేసుకోవడం.. 25 ఏళ్ల యువకుడు 55 ఏళ్ల మహిళను పెళ్లి చేసుకోవడం వంటి ఘటనలు నిత్యం ఎక్కడో చోట వెలుగు చూస్తూనే ఉంటాయి. అది ప్రేమకున్న పవర్. ఇక డీప్ లవ్‌లో మునిగి తేలుతున్న యువతీ, యువకులు.. తమ తల్లిదండ్రులను ఎదిరించి, గుడిలోనో, ఆర్య సమాజ్‌లోనో పెళ్లి చేసుకున్న సందర్భాలు నిత్యం చూస్తూనే ఉన్నాం. కొందరి ప్రేమలు సక్సెస్ అయితే, మరికొందరి ప్రేమ విషాదాన్ని నింపాయి. ఇంకొందరు.. మధ్యలోనే విడిపోయిన దాఖలాలు కూడా ఉన్నాయి.తాజాగా ఓ ప్రేమ జంట తమ ప్రేమను నిలుపుకోవడానికి ప్రయత్నిస్తోంది. కులాంతర వివాహం చేసుకున్నారన్న కారణంగా తమ తల్లిదండ్రులు విడదీయడానికి చూస్తున్నారంటూ పోలీసులను ఆశ్రయించింది ఓ ప్రేమ జంట. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒంగోలు కలెక్టరేట్‌లో ఉద్యోగం చేస్తున్న చంద్రలత, అదే కలెక్టరేట్‌లో డ్రైవర్‌గా చేస్తున్న సతీష్ కొంత కాలంగా ప్రేమించుకున్నారు. పెళ్లి కూడా చేసుకోవాలనుకున్నారు. అయితే, వీరి పెళ్లికి ఇరువురి కుటుంబ సభ్యులు అంగీకరించలేదు. దాంతో.. ఇద్దరూ పేరెంట్స్‌కి వ్యతిరేకంగా పెళ్లి చేసుకోవాలని డిసైడ్ అయ్యారు. ఈ క్రమంలోనూ ఇద్దరూ ఓ గుడిలో పెళ్లి చేసుకున్నారు. వీరి పెళ్లి విషయం తెలిసిన యువతి తల్లిదండ్రులు, బంధువులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే కులాంతర వివాహం చేసుకున్నారన్న కారణంతో తమ తల్లిదండ్రులు తమను విడదీయడానికి ప్రయత్నిస్తున్నారంటూ అద్దంకి పోలీస్ స్టేషన్ వచ్చి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో యువతి, యువకుడి తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించారు పోలీసులు. యువతి తల్లిదండ్రులు ఆమెతో మాట్లాడి నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు, తామిద్దరం కలిసే ఉంటామని, ఇప్పుడు పోలీస్ స్టేషన్ నుంచి బయటకు వెళితే తమను బలవంతంగా విడదీస్తారని భయాందోళన వ్యక్తం చేశారు యువతీ, యువకుడు. ఈ క్రమంలో.. తాము బయటకు వెళ్లమంటూ పోలీస్ స్టేషన్‌లోనే కూర్చున్నారు.ఇక పోలీసులు ప్రేమ జంటకు, ఇరువురి కుటుంబాలకు కౌన్సిలింగ్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇద్దరూ మేజర్స్ కావడంతో.. అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు పోలీసులు.

# కవిత కోసం కామారెడ్డి....

**నిజామాబాద్, ఆగస్టు 23:**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని కామారెడ్డి నుంచి ఎన్నికల బరిలోకి దిగితే.. ఆ చుట్టు పక్కల ఉన్న జిల్లాలు.. నిజామాబాద్ తోపాటు కరీంనగర్, ఆదిలాబాద్‌లపై కూడా ఆయన గెలుపు ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని కేసీఆర్ భావిస్తున్నారు. అలాగే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి మళ్లీ కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత.. పోటీకి దిగితే.. ఆమె గెలుపు నల్లేరు మీద నడకే అవుతోందనే ఓ చర్చ సైతం సదరు పోలిటికల్ సర్కిల్‌లో నడుస్తోంది. ఎందుకంటే.. గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగిన ధర్మపురి అర్వింద్ చేతిలో కల్వకుంట్ల కవిత ఓటమి పాలయ్యారు. ఈ సారి ధర్మపురి అర్వింద్.. ఎంపీగా లేదా ఏదో ఒక అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని చూస్తున్నారు. అలాంటి వేళ.. ఈ జిల్లాలో కేసీఆర్ పోటీ చేస్తే... అతడి విజయాన్నే కాదు.. బీజేపీ ప్రభావాన్ని సాధ్యమైనంత వరకు అడ్డుకోవచ్చుననే ఓ చర్చ సైతం పోలిటికల్ సర్కిల్‌లో నడుస్తోంది. అదీకాక.. దక్షిణ తెలంగాణలోని వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ బలంగా వేళ్లూను కొంటొంది. ఇటువంటి పరిస్థితుల్లో ఆయా జిల్లాల నుంచి బరిలో దిగే కంటే.. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో కారు పార్టీని షికార్ చేయిస్తే.. అది తనకు తన ఫ్యామిలీకి రాజకీయంగా కలిసి వస్తుందనే ఓ ఆలోచనతో కామారెడ్డి నుంచి బరిలోకి దిగేందుకు కేసీఆర్ వ్యూహాత్మకంగా అడుగులు వేసినట్లు తెలుస్తోంది. అదీకాక.. దేశంలో అతిపెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్. ఈ రాష్ట్రంలో 80 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. వాటిని గంపగుత్తగా గెలుచుకొంటే.. దేశ రాజధాని హస్తిన పీఠాన్ని సునాయాసంగా కైవసం చేసుకోవచ్చునన్న విషయం అందరికి తెలిసిందే. అందుకే ప్రధాని మోదీ గతంలో సొంత రాష్ట్రం గుజరాత్‌లోని బరోడా నుంచే కాకుండా.. యూపీలోని వారణాసి నుంచి కూడా పోటీ చేసి.. రెండు చోట్ల విజయం సాధించారు. ఆ తర్వాత ఆయన బరోడా లోక్‌సభ స్థానాన్ని వదులుకోగా.. సదరు స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపొందిన విషయం విధితమే. దాదాపుగా అటువంటి ఆలోచనే.. గులాబీ బాస్ చేస్తున్నారని.. అయితే తన సొంత జిల్లా ఉమ్మడి మెదక్ నుంచి దశాబ్దాలుగా ఎమ్మెల్యేగా గెలుస్తున్నా.. ప్రస్తుతం సదరు జిల్లాలో తనకు ఎదురుగాలి వీస్తున్నట్లు సర్వేలు రావడంతో.. ఆయన అప్రమత్తమై.. అటు గజ్వేల్ నుంచి ఇటు కామారెడ్డి నుంచి పోటీ చేయాలని నిర్ణయించుకోవడం... ఓ వేళ రెండు చోట్లు నుంచి గెలుపొందితే.. ఆ తర్వాత కామారెడ్డికి కేసీఆర్ రాజీనామా చేసి.. ఆ స్థానం నుంచి తన కుమార్తె కవితను గెలుపించుకొని.. అసెంబ్లీకి తీసుకువెళ్లే అవకాశాలు మెండుగా ఉన్నాయనే ఓ చర్చ సైతం తెలంగాణ పోలిటికల్ సర్కిల్‌లో హల్‌చల్ చేస్తోంది. మరోవైపు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల తర్వాత....తెలంగాణలో రాజకీయ ముఖ చిత్రం పూర్తిగా మారిపోయింది. ఈ ఫలితాలతో తెలంగాణలో బీజేపీ కొద్దిగా డల్ అయింది. దీంతో బీజేపీ రాష్ట్ర నాయకత్వ మార్పుకు కమలం పార్టీ అగ్రనేతలు శ్రీకారం చుట్టారు. ఇంకోవైపు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం పార్టీ గెలుపుతో తెలంగాణలోని ఆ పార్టీకి నయా జోష్ వచ్చినట్లు అయింది. ఆ క్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ మాత్రం.. ఈ సారి తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతోంది. అలాంటి పరిస్థితుల్లో ముచ్చటగా మూడోసారి అధికారం అందుకోవడం కోసం.. తెలంగాణలో కారు పార్టీని షికార్ చేయించడం కోసం.. గులాబీ బాస్ కేసీఆర్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలోనే కామారెడ్డి నుంచి పోటీ చేయమని పార్టీ శ్రేణులు కొరాయంటూ.. ఆయన కొత్త పల్లవి అందుకోవడం వెనుక ఇంత కథ ఉందని పోలిటికల్ సర్కిల్‌లో చర్చ నడుస్తోంది.

## దమ్ముంటే వారం లో అభ్యర్థులను ప్రకటించాలి-మంత్రి తలసాని

**హైదరాబాద్**

కాంగ్రెస్, బీజేపీనేతలకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సవాల్ విసిరారు. దమ్మున్న నాయకుడు కేసీఆర్ ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే అభ్యర్థులను ప్రకటించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు దమ్ముంటే వారం రోజుల్లో అభ్యర్థులను ప్రకటించాలి. ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పే ధైర్యం మాకుంది. మీరేం చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. బీజేపీకి అభ్యర్థులు లేరు. కాంగ్రెస్ పార్టీ కుమ్ములాటలకే పరిమితమైంది. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోనే ప్రజలు తిరిగి బీఆర్ఎస్ కు పార్టీకి పట్టం కడతారని అన్నారు.

## కడుపులో దూదిని వదిలేసి ...కుట్లు

**మహబూబ్ నగర్,**

వైద్యుల నిర్లక్ష్యం మూలంగా ఓ బాలింత నిండు ప్రాణం బలి తీసుకుంది. పురుడు పోసుకోవడానికి ఆసుపత్రికి వచ్చిన నిండు గర్భిణీకి మగబిడ్డ పుట్టింది. అనంతరం అదే ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయగా.. కడుపులోనే దూది మర్చిపోయి వైద్యులు కుట్లు వేశారు. తీవ్ర అనారోగ్యానికి గురైన బాలింత మహిళ వారం రోజుల్లోనే మరణించింది. దీంతో ఆగ్రహించిన బంధువులు మృతురాలి శవంతో ఆసుపత్రి ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ దారుణ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాల్లోకెళ్తే..నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట దర్శన్‌గడ్డ తండాకు చెందిన గిరిజన మహిళ రోజా నిండు గర్భిణి. ఆమెకు ఆగస్టు 15న పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించారు. వైద్యులు ప్రసవం చేయగా మహిళ మగబిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవం జరిగిన రోజున వైద్యులు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ సమయంలో వైద్యులు కడుపులో దూది మర్చిపోయి కుట్లు వేశారు. డిశ్చార్జి అయ్యి ఇంటికి వెళ్లిన బాధితురాలు రోజా తీవ్ర అశ్వస్థతకు గురైంది. ఆపరేషన్ నిర్వహించిన వారం రోజుల తర్వాత మహిళకు తీవ్ర రక్తస్రావం అయ్యింది. కుటుంబసభ్యులు ఆమెను అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆమెను ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. పరీక్షించిన ప్రైవేట్ వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని.. వెంటనే హైదరాబాద్‌కు తీసుకు వెళ్లాలని బంధువులకు సూచించారు.నానాకష్టం మీద హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకొచ్చి వైద్యం అందించినా ఫలితం లేకుండా పోయింది. చికిత్స పొందుతూ రాత్రి బాధితురాలు రోజా మృతి చెందింది. పుట్టిన పిసకందు ఆలనాపాలనా చూసుకోకుండానే తల్లి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. రోజా కడుపులో దూది ఉండటం మూలంగానే ఆమె మరణించినట్లు వైద్యులు తెలిపారు. దీంతో మృతదేహాన్ని బుధవారం అచ్చంపేటకు తీసుకుని వచ్చిన బంధువులు అక్కడి ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. మృతదేహంను ఆసుపత్రి ఎదుట ఉంచి బంధువులు బైఠాయించి నిరసన తెలిపారు. వైద్యులపై కఠిన చర్యలు తీసుకుని శిక్షించాలని డిమాండ్ చేశారు. పురిటి కోసం వస్తే ఇంతటి అగాయిత్యం చేస్తారా అంటూ కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ట్రాన్స్ జెండర్ కు పీజీ మెడికల్ సీటు

**హైదరాబాద్, ఆగస్టు 23**

ట్రాన్స్‌జెండర్ చరిత్ర సృష్టించింది. ట్రాన్స్‌జెండర్ కేటగిరీలో ఖమ్మం జిల్లాకు చెందిన 29 ఏళ్ల రూత్ జాన్ కొయ్యల పీజీ మెడికల్ సీటు సంపాదించింది.. అయితే దేశంలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన ట్రాన్స్‌జెండర్లు ఉన్నప్పటికీ ఖమ్మం జిల్లాకు చెందిన రూత్.. రూటే సపరేటు. చాలామంది ట్రాన్స్ జెండర్లు ఎంబీబీఎస్ చదివినప్పటికీ వారికి కేటాయించిన సీటు మాత్రం స్త్రీ పురుష కేటగిరీ కిందనే ఉంది. కానీ ఖమ్మం జిల్లాకు చెందిన రూత్.. తనకు ట్రాన్స్‌జెండర్ కేటగిరిలోనే సీటు కేటాయించాలని పట్టుబట్టింది.రూత్ జాన్.. 2022లో నీట్ ద్వారా సీటు వచ్చినప్పటికీ ఆ మెడికల్ సీటును తిరస్కరించింది.. మహిళ కేటగిరిలో పీజీ సీట్ వచ్చినప్పటికీ తనకు ట్రాన్స్‌జెండర్ కేటగిరిలోనే సీట్ అలాట్ చేయాలని పోరాటం చేసింది. ప్రస్తుతం ఉస్మానియాలో మెడికల్ ఆఫీసర్‌గా పని చేస్తుంది. ఈ క్రమంలోనే నీట్ పరీక్ష క్లియర్ చేసిన రూత్ తనకి ట్రాన్స్ జెండర్ కేటగిరిలోనే సీట్ కేటాయించాలని అధికారులకు, మంత్రులకు, సంబంధిత శాఖలకు 20 వినతి పత్రాలు అందజేసింది. ఎవరూ కూడా సానుకూలంగా లేకపోవడంతో చివరికి చేసేది లేక హైకోర్టును ఆశ్రయించింది. దీంతో ఒక సీటు ట్రాన్స్‌జెండర్ కేటగిరీలో ఉంచాలని హైకోర్టు ఆదేశాలిచ్చింది. ఈ సమయంలో రూత్ ఈఎస్ఐ హాస్పిటల్లోని ఎమర్జెన్సీ విభాగంలో పనిచేస్తూ అవిశ్రాంతంగా పోరాడింది. రెండు సంవత్సరాల పోరాటం తర్వాత ఎట్టకేలకు తెలంగాణ హైకోర్టు నుంచి వచ్చిన ఉత్తర్వులతో ఆమె పట్టుదల ఫలించింది.ఈఎస్ఐ హాస్పిటల్లో పీజీ సీట్ వచ్చిన తర్వాత సంవత్సరానికి రూ .2.5 లక్షల రూపాయలు ఫీజు కట్టాల్సి ఉంది. హాస్పిటల్ సూపర్నెంట్ విజ్ఞప్తితో తోటి కొలీగ్స్ సహాయంతో లక్ష రూపాయల వరకు ఫండ్ రైజ్ అయ్యింది. పలువురు న్యాయవాదులు సైతం ట్రాన్స్ జెండర్ మెడికల్ ఫీజు కట్టేందుకు ముందుకువచ్చారు. మిగతా లక్ష రూపాయలను స్వచ్ఛంద సంస్థ హెల్పింగ్ హాండ్స్ కట్టింది.

## విద్యుత్ షాక్ కు ఇద్దరు కూలీలు బలి

**శ్రీకాకుళం**

బోరు వేస్తుండగా. కరెంటు తీగలు తగిలి అక్కడికక్కడే ఇద్దరు కార్మికులు మృతి చెందిన సంఘటన శ్రీకాకుళం జిల్లాలో చోటుచేసుకుంది. ఎచ్చెర్ల మండలం ముద్దాడ పంచాయతీ శిగిడిపేట గ్రామంలో పొలంలో బోరు వేస్తుండగా కరెంట్ షాక్ కు గురై కార్మికులు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు.

# హనుమాన్ చాలీసా కోసం ఊరూరా రథాలు

**తిరుమల, ఆగస్టు 23:**

తిరుమల తిరుపతి దేవస్థానం మరో బృహత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రామ భక్త హనుమాన్ ను కీర్తిస్తూ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని చేపట్టనుంది. హనుమాన్ చాలీసా పారాయణ ప్రచారం కోసం రథాలు ఊరూరా పర్యటించనున్నాయి. ఈ మేరకు నాం విశ్వవిద్యాలయంలో శ్రీకారం చుట్టారు. టీటీడీ.. శ్రీ హనుమాన్ దీక్షా పీఠం ఆధ్వర్యంలో దక్షిణాదిలో పర్యటించనున్నట్లు టీటీడీ అధికారి చెప్పారు. సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ చేపట్టిన ఈ పారాయణ కార్యక్రమంను నాలుగు దక్షిణాది రాష్ట్రాల్లో జరగనున్నట్లు వెల్లడించనున్నారు.సమాజ శ్రేయస్సు కోసం చేపట్టిన ఈ హనుమాన్ చాలీసా ప్రచార రథాలు జనవరి 2024 వరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలో పర్యటించనుందని అధికారి తెలిపారు. అనంతరం జనవరి 21వ తేదీ 2024న తిరుమలలో కోటి హనుమాన్ చాలీసా పారాయణం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి టీటీడీ రూ. 1.5 కోట్లు కేటాయించిందని, అన్ని రథాల్లో ఐదు లక్షల హనుమాన్ చాలీసా పుస్తకాలు, హ్యాండ్ బిల్లులుంటాయి. నాలుగు రాష్ట్రాల్లో జరిగే రథయాత్ర సందర్భంగా భక్తులకు హనుమాన్ చాలీసా పంపిణీ చేస్తామని టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సదా భార్గవి తెలిపారు. అంతేకాదు హనుమంతుని మహిమను, శ్రీ ఆంజనేయ స్వామి జన్మస్థలం, ఇతర కార్యక్రమాలను ప్రాచుర్యం పొందడంలో ఏఆ సహకారం అందిస్తుందని చెప్పారు.హనుమంతుడి దర్శనం తర్వాత ఆయన్ని కీర్తిస్తూ తులసీదాస్ రచించిన హనుమాన్ చాలీసా ను పారాయణం చేస్తారు. కేసరినందుడ్ని పూజిస్తే సమస్త దేవతలను పూజించిన ఫలం దక్కుతుందని.. కష్టాలు, అనారోగ్యం వంటి బాధల నుంచి ఆంజనేయ స్వామి విముక్తినిస్తాడని విశ్వాసం.ప్రతి రోజు స్నానం చేసి సింధూరం ధరించి హనుమాన్ చాలీసాను రోజులో 11 సార్లు చొప్పున నలభై రోజులు పారాయణ చేసిన భక్తులపై అనుగ్రహం కురిపిస్తాడని.. కోరిన కోర్కెలు తీరుస్తాడని గ్రహ దోషాలు తొలగుతాయని నమ్మకం. వివాహం కానీ యువతీ యువకులు హనుమాన్ చాలీసాను పారాయణం చేయడం వలన పెళ్లి కుదురుతుంది. అంజనేయ అనుగ్రహముతో ఉద్యోగం, ఆరోగ్యం, గ్రహ దోష, భయాందోళన నుంచి విముక్తి కలుగుతాయి.జాతకంలో గ్రహ దోష నివారణకు 21 రోజుల పాటు రోజూ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రదక్షిణలు, సింధూర ధారణ చేసి హనుమాన్ చాలీసా పారాయణం చేయాలివివాహం, ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నవారు మండలం అంటే 40 రోజుల పాటు హనుమాన్ చాలీసాను పారాయణం చేసి ఆలయంలో 21 ప్రదక్షిణలు చేసి ఉపవాసం ఉండాలి.కుటుంబంలో సుఖ సంతోషాల కోసం సుందరకాండ పారాయణం చేయడం వలన శుభఫలితాలను ఇస్తుందిశనీశ్వరుడి వలన బాధలు పడుతున్నా.. ఆరోగ్యంతో ఇబ్బందులు పడుతున్నా హనుమాన్ చాలీసాను రోజుకు 11 సార్లు క్రమం తప్పకుండా పారాయణం చేయడం వలన శుభఫలితాలు కలుగుతాయి

# మైనంపల్లిపై వేటు...?

**హైదరాబాద్, ఆగస్టు 23:**



ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తూ రాష్ట్రం మొత్తం తన వైపు చూసుకునేలా చేసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఆయన సొంత సామాజిక వర్గానికి చెందిన మైనంపల్లి హనుమంతరావు తిరుగులేని స్ట్రోక్ ఇచ్చారు. మీడియా మొత్తం దెబ్బకు నిన్నంతా మైనంపల్లి గురించే మాట్లాడటం మొదలు పెట్టింది. ఒక్క టీ న్యూస్ తప్ప మిగతా చానల్స్ మొత్తం కూడా మైనంపల్లి చేసిన వ్యాఖ్యల మీదనే ప్రధానంగా ఫోకస్ చేశాయి.. మైనంపల్లి హరీష్ రావు మీద తీవ్రాతీతీవ్రంగా ఆరోపణలు చేయడంతో కేటీఆర్ నుంచి మొదలుపెడితే కవిత వరకు స్పందించారు. హరీష్ రావుకు సంఘీభావం తెలిపారు. అయినప్పటికీ కెసిఆర్ ప్రకటించిన జాబితాలో మైనంపల్లి పేరు ఉండడం విశేషం. ఇదే విషయాన్ని మైనంపల్లి ఎదుట విలేకరులు ప్రస్తావిస్తే.. మల్కాజ్గిరి నుంచి తాను, మెదక్ నుంచి తన కొడుకు కచ్చితంగా పోటీ చేస్తారని మైనంపల్లి ప్రకటించడం విశేషం. అంతేకాదు తనపై ఎటువంటి చర్యలు తీసుకున్నా సిద్ధమే అన్న సంకేతాలు మైనంపల్లి ఇవ్వడం విశేషం.అయితే నిన్న మైనంపల్లి చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి అధిష్టానం సీరియస్ గా తీసుకున్నట్టు తెలుస్తోంది. భారత రాష్ట్ర సమితిలో మూడవ పవర్ హౌస్ గా ఉన్న హరీష్ రావును మైనంపల్లి తీవ్రాతీతీవ్రమైన పదాలతో విమర్శించడం ఒకింత సంచలనానికి దారి తీసింది. సరిగా ఇదే వ్యాఖ్యలను ఉటంకిస్తూ అటు కేటీఆర్, ఇటు కవిత ఘాటుగా స్పందించారు. భారత రాష్ట్ర సమితి ప్రారంభం నుంచి హరీష్ రావు ఉన్నారని.. ఆయనపై అలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని వారు సోషల్ మీడియాలో పేర్కొన్నారు. కేవలం వారి నుంచి మాత్రమే కాకుండా భారత రాష్ట్ర సమితి నాయకుల నుంచి మైనంపల్లికి తీవ్ర నిరసన వ్యక్తమౌతోంది. అయితే ముఖ్యమంత్రి కేసీఆర్ ఎదుట కూడా విలేకరులు ఇదే విషయాన్ని ప్రస్తావిస్తే పార్టీ లైన్ దాటి ప్రవర్తిస్తే ఎవరినైనా కూడా బయటికి పంపిస్తానని ఆయన వ్యాఖ్యానించడం విశేషం.అయితే మైనంపల్లి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనను పార్టీ నుంచి బయటికి పంపిస్తారని ప్రచారం జరుగుతున్నది. ఈ విషయం ముందే తెలిసిన మైనంపల్లి కూడా తాను దేనికైనా సిద్ధమే అనే సంకేతాలు ఇచ్చారు. తన కొడుకు భవిష్యత్తు కోసం ఎంత దూరమైనా ప్రయాణిస్తానని ఆయన వ్యాఖ్యానిస్తున్నారు. అంతేకాదు కేసీఆర్ కుటుంబంలో కొడుకు, కూతురు, అల్లుడికి పదవులు ఇచ్చినప్పుడు.. తన కొడుకుకు ఎందుకు మెదక్ టికెట్ కేటాయించరని మైనంపల్లి ప్రశ్నిస్తున్నారు. అయితే మైనంపల్లి కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. గతంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మీద ఆరోపణలు చేసిన మైనంపల్లికి.. ఆ పార్టీలోకి చోటు దక్కకపోవచ్చని తెలుస్తోంది.ఒకవేళ మైనంపల్లి ని పార్టీ బయటకు పంపిస్తే ఆ స్థానంలో మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి కి అవకాశం దక్కుతుందని తెలుస్తోంది. గతంలో ఇదే స్థానం నుంచి పార్లమెంట్ కు పోటీ చేసి రాజశేఖర్ రెడ్డి ఓడిపోయారు. అయితే తన అల్లుడికి కంటోన్మెంట్ స్థానం నుంచి టికెట్ ఇప్పించుకునేందుకు మల్లారెడ్డి అనేక మార్గాల్లో ప్రయత్నించారు. ఆ స్థానాన్ని దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందిత కు కేటాయించడంతో మల్లారెడ్డి డీలా పడ్డారు. అయితే ఈ మల్కాజ్గిరి స్థానాన్ని తన అల్లుడికి కేటాయించాలని ప్రస్తుతం మల్లారెడ్డి కోరడంతో.. కేసీఆర్ నుంచి కూడా సానుకూల సంకేతాలు వచ్చాయని తెలుస్తోంది. మరి మల్లారెడ్డి అనుకున్నట్టుగా హనుమంతరావును పార్టీ నుంచి బయటికి పంపిస్తారా? సొంత కులపోడు కాబట్టి కెసిఆర్ సైలెంట్ గా ఉంటారా? అనేవి తేలాల్సి ఉంది.మెదక్, మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు. "నా మాటకి కట్టుబడి ఉన్నాను.. మాట తప్పను.. మెదక్‌లో నా కొడుకు కచ్చితంగా పోటీ చేస్తాడు. నేను ఏమి చెయ్యబోయ్యేది మెదక్, మల్కాజిగిరి ప్రజలతో చర్చించి త్వరలోనే నా నిర్ణయాన్ని ప్రకటిస్తా. పోటీ నుంచి తప్పుకునే ప్రసక్తే లేదు" అంటూ మైనంపల్లి హన్మంత్ రావు స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ జాబితాను ప్రకటించక ముందే తిరుపతిలో మంత్రి హరీష్‌రావుపై తీవ్రస్థాయిలో విరుచుపడ్డారు. తన కుటుంబంలో ఇద్దరికీ టికెట్ ఇస్తేనే పోటీ చేస్తానని అన్నారు. హరీష్‌రావును విమర్శించిన తర్వాత కేసీఆర్ మాత్రం మల్కాజ్‌గిరి నియోజవర్గం నుంచి మైనంపల్లికే అవకాశం ఇచ్చారు. దీంతో మైనంపల్లి చివరికి తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నట్లు ప్రకటించారు.

# 60 రూపాయిలకు చేరిన బియ్యం

**విజయవాడ, ఆగస్టు 23:**

విదేశాలకు బియ్యం ఎగుమతులను నిషేధించిన విషయం అందరికీ తెలిసిందే.అయితే ఈ నిషేధంతో రైతుల నుంచి కొనుగోలు చేసే ధాన్యం ధరలు కాస్త తగ్గాయి. బియ్యం ధరలు మాత్రం అస్సలే తగ్గడం లేదు. తగ్గడం మాట పక్కన పెడితే రెండు నెలల క్రితంతో పోలిస్తే మరింత పెరిగాయి. సన్న బియ్యం ధర కిలో 60 రూపాయల నుంచి 63 రూపాయల మధ్యకు చేరింది. మధ్యరకం బియ్యం ధర కూడా కిలో 50 పైనే ఉంది. అలాగే బియ్యంతో పాటు పప్పుల ధరలు కూడా మరింత పెరిగాయి. ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో బియ్యం ధరలు తగ్గడం లేదు. అనేక రకాల బ్రాండ్ల పేరుతో మార్కెట్లో ఇష్టానుసారం అమ్మకాలు చేపడుతున్నారు. మంచి కందిపప్పు కొనాలంటే కిలో 160 రూపాయల నుంచి 180 రూపాయల వరకూ పలుకుతోంది. 2018 ఆగస్టు నెలతో పోలిస్తే బియ్యం ధర 30 శాతం పెరిగింది. అలాగే కంది పప్పు ధర 146 శాతానికి దూసుకొచ్చింది. ఇక మినుముల ధర కూడా గతంతో పోలిస్తే.. కిలో 20 రూపాయలకు పెరిగింది. ప్రతీ నెలా పెరుగుతున్న ధరలతో పేద, మధ్య తరగతి కుటుంబాలపై మరింత భారం పడుతోంది. ప్రస్తుతం సర్కారు రేషన్ దుకాణాల ద్వారా రాయితీ కందిపప్పు ఇవ్వడం లేదు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేయాల్సి వస్తోంది.75 కిలోల ధాన్యం బస్తా ధర రెండు నెలల కిందటితో పోలిస్తే.. 100 రూపాయల వరకు తగ్గింది. రైతుల నుంచి 1800 రూపాయల వరకు కొనుగోలు చేస్తున్నారు. నాణ్యమైన రకాలు అయితే 2450 రూపాయల వరకు ఉన్నాయి. ఎన్నికల ఏడాది కావడంతో.. ఇక పెరిగే అవకాశం లేదని వ్యాపారులు పేర్కొంటున్నారు. ఇందుకు అనుగుణంగా బియ్యం ధరలు కూడా కిలోకు రూ.3 వరకు తగ్గాల్సి ఉంది. అయితే ఎక్కడా ఆ పరిస్థితే కనిపించడం లేదు. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంతో పాటు నెల్లూరు, నంద్యాల, చిత్తూరు జిల్లాల్లో కొన్నిచోట్ల సన్నబియ్యం కిలో రూ.63 వరకు విక్రయిస్తున్నారు. పట్టణాల్లో బ్రాండెడ్ రకాల బియ్యం కిలో ధర 60 రూపాయల వరకు ఉంది. ఇక 26 కిలోల బస్తా అయితే రెండు నెలల క్రితం 1,350 రూపాయల నుంచి 1400 వరకు ఉండగా.. ఇప్పుడు 1,500 నుంచి 1,600 వరకు అమ్ముతున్నారు. సన్నబియ్యంలోనే తెలుపు, మసర వంటి తదితర రకాలు ఉన్నాయి. పాలిష్ బియ్యంతో పోలిస్తే ఇవి కిలోకు మూడు రూపాయల నుంచి నాలుగు రూపాయల వరకు తక్కువగా ఉంటాయి. అన్ని సరుకుల ధరలు పెరగడంతో 50 రూపాయల నుంచి 54 రూపాయల మధ్యకు చేరాయి. మరోవైపు కందిపప్పు ధరలు కూడా విపరీతంగా పెరుగుతూనే ఉన్నాయి. దుకాణాలు, గ్రామీణ ప్రాంతాల్లో కిలో 160 రూపాయల నుంచి 170 మధ్య విక్రయిస్తున్నారు. 2023 జనవరి నాటితో పోలిస్తే కిలోకు 50 రూపాయలకు పైగా పెరిగింది. మధ్యరకం కందిపప్పు కూడా కిలో 150 రూపాయల నుంచి 160 రూపాయల వరకు పలుకుతోంది. రాష్ట్రంలో కంది సాధారణ విస్తీర్ణం 6.30 లక్షల ఎకరాలు కాగా.. 2.57లక్షల ఎకరాల్లోనే పంట వేశారు. ధరలు పెరగడానికి ఇది కూడా ఓ కారణమేనని అధికారులు చెబుతున్నారు. రేషన్ దుకాణాల ద్వారా కందిపప్పు పంపిణీపై తెలంగాణ సర్కారు చేతులు ఎత్తేసింది. కిలో పప్పు కూడా ఇవ్వలేమంటూ ప్రభుత్వం చెబుతోంది. 2018లో కార్డుకు 2 కిలోలు చొప్పున కిలో కందిపప్పు 40 రూపాయల రాయితీతో ఇచ్చేది. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చాక కిలో ధర 67 రూపాయలకు చేసి కార్డుకు కిలో చొప్పునే ఇవ్వాలని నిర్ణయించింది. మూడు నెలలుగా అది కూడా ఇవ్వడం లేదు. జూన్, జులై నెలల్లో ఇవ్వాల్సిన కందిపప్పు కూడా కలిపి ఒక్కో కార్డుపై రెండు కిలోలు ఇస్తామన్న మంత్రి నాగేశ్వరరావు మాటలు అలాగే మిగిలిపోయాయి.

# కుప్పలు కుప్పలుగా నకిలీ ఓట్లు

**నెల్లూరు, ఆగస్టు 23:**

గత ఎన్నికలలో అప్పటి అధికార పార్టీ తెలుగుదేశం ను 23 స్థానాలకే పరిమితం చేసి ఘన విజయం సాధించిన అధికారం చేజిక్కించుకున్న జగన్.. నాలుగేళ్ల అధికారంలో ఉండి.. మరో సారి ఎన్నికలకు సమాయత్తమౌతున్న వేళ.. సహజంగానే ఈ నాలుగేళ్ల పైచిలుకు పాలనలో జగన్ సాధించిన విజయాలేమిటి? వైఫల్యాలేమిటి? అన్న చర్చ జరుగుతుంది. ఈ చర్చలో జగన్ వైఫల్యాలు వినా సాధించిన విజయాలేవీ చెప్పుకోవడానికి కూడా కనిపించడం లేదు. అయితే జగన్ సర్కర్ మాత్రం తమ ముఖ్యమంత్రి క్రమం తప్పకుండా బటన్ నొక్కుతూ సంక్షేమ నిథులను పందేరం చేస్తున్నారనీ, ఆ సంక్షేమమే మరో సారి తమకు అధికారాన్ని కట్టబెడుతుందని నమ్మకంగా చెబుతున్నారు. ఆ నమ్మకం కేవలం చెప్పడానికే తప్ప నిజంగా ఆ పథకాల లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారన్న నమ్మకం వైసీపీ శ్రేణులు, నాయకులలోనే కనిపించడం లేదు.గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్లిన మంత్రులు, ఎమ్మెల్యేలకు గడపగడపలో ఎదురైన పరాభవాలే అందుకు నిదర్శనంగా చెబుతున్నారు. మరి ప్రజల నుంచి ఈ స్థాయిలో ఛీత్కారాలు ఎదురౌతున్నా, పరాభవాలను చవిచూస్తున్నా జగన్ కు వైనాట్ 175 ధీమా ఎక్కడిది. మొత్తం 175 అసెంబ్లీ స్థానాలలోనూ విజయం సాధిస్తామన్న ధీమాను ఎలా వ్యక్తం చేస్తున్నారు. తమ గుప్పెట్లోని సంస్థల ద్వారా పాతికకు పాతిక పార్లమెంటు స్థానాలలోనూ గెలిచేస్తామని ఎలా సర్వేలు చేయించుకుంటున్నారు. ఇంత కాలం జగన్ ధీమా వెనుక ఉన్నదేమిటి? ఎవరు? అన్న ప్రశ్నలకు ఇటీవలి కాలంలో కచ్చితమైన జవాబులు లభిస్తున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా వేల సంఖ్యలో ఓట్ల తొలగింపు, బూటకపు ఓట్ల నమోదుతో మొత్తం ఏపీలో ఎన్నికల ప్రక్రియనే తమకు కావలసిన విధంగా మార్చేసుకోగలమన్న ధీమాతోనే జగన్ వైనాట్ 175 అంటున్నారని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ ఆశీస్సులు, రాష్ట్ర ఎన్నికల సంఘం సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితా టాంపరింగ్ యథేచ్ఛగా చేపట్టడం వల్లనే.. తమకు ఓట్లేసే వారి పేర్లు మాత్రమే జాబితాలో ఉంటాయి.. వ్యతిరేకులు, ప్రత్యర్థులకు అసలు రాష్ట్రంలో ఓటు హక్కే ఉండదు అన్న స్థాయిలో ఈ టాంపరింగ్ జరుగుతోందని చెబుతున్నారు. ఇందుకు తాజా ఉదాహరణగా ఉరవకొండ రిటర్నింగ్ ఆఫీసర్‌పై వేటు ను చెబుతున్నారు. ఉరవ కొండలో ఏకంగా తెలుగుదేశం సానుభూతి పరులకు చెందిన ఓట్లను పెద్ద సంఖ్యలో తొలగించడం, అలాగే ఆరువేల దొంగ ఓట్లను చేరడంపై తెలుగుదేశం సీనియర్ నాయకుడు పయ్యావుల కేశవ్ ఫిర్యాదు మేరకు పరిశీలన జరిపిన కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు చర్యలు తీసుకున్నారు. ఒక్క ఉరవకొండ అనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఇలా బోగస్ ఓట్ల నమోదు, తెలుగుదేశం సానుభూతి పరుల ఓట్ల తొలగింపునకు సంబంధించి భారీ కుట్ర జరిగిందని వరసగా వెలుగులోకి వస్తున్న ఉదంతాల ద్వారా తెలుస్తోంది. మంత్రి సీదిరి అప్పలరాజు.. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలుగుదేశం ఓట్లు అయితే తొలగించాలని తమ వారికి ఆదేశాలిస్తూ అడ్డంగా దొరికిపోయారు.రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులపై నయానా, భయానా ఒత్తిడి తీసుకువచ్చి ఈ మేరకు ఓటర్ల జాబితాలో తమను వ్యతిరేకించే వారి ఓట్లు లేకుండా, తమకు అనుకూలంగా ఉండేలో పెద్ద సంఖ్యలో దొంగ ఓట్ల నమోదు ద్వారా సునాయాసంగా విజయం సాధించేయాలన్నది వైసీపీ కుట్రగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఓట్ల తొలగింపు కోసం ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి మరీ పని చేస్తున్నారని అంటున్నారు. వరుసగా వెలుగులోనికి వస్తున్న ఈ ఓట్ల అక్రమాలపై కేంద్ర ఎన్నికల సంఘం కఠినంగా వ్యవహరించాల్సి ఉంది



## సీఈసీ దగ్గరకు బాబు

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఈనెల 28 న ఢిల్లీలో, రాష్ట్రంలో ఓటర్ల జాబితా సవరణలో జరుగుతున్న అవకతవకలపై కేంద్ర సీఈసీ (కేంద్ర ఎన్నికల సంఘం)కి ఫిర్యాదు చేయనున్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న అక్రమాల తరహాలోనే తెలుగుదేశం పార్టీ అనుకూల ఓట్లు తొలగించడంపై ఆయన ప్రధానంగా ఫిర్యాదు చేయనున్నారు. దీనికి సంబంధించిన కొన్ని సాక్ష్యాలను కూడా అందజేయనున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన ఫిర్యాదులను అధికారులెవరూ పట్టించుకోకపోవడంతో బాధ్యులైన ప్రతి అధికారిపైనా ఉరవకొండ తరహా చర్యలు తీసుకోవాలని సీఈసీని కోరనున్నారు. ఒకే పోలింగ్ బూత్ పరిధిలో ఒకే కుటుంబానికి చెందిన ఓట్లు ఉండాలనే నిబంధన ఉన్నప్పటికీ పట్టించుకోవడంలేదని, ఉద్దేశపూర్వకంగానే అనేకచోట్లకు ఓట్లను మారుస్తున్నారని,పెద్ద సంఖ్యలో దొంగ ఓట్లను నకిలీ డోర్ నెంబర్లు, చిరునామాలతో ఓటర్ల జాబితాలో చేర్చే ప్రయత్నం చేస్తున్నారనే విషయాన్ని కూడా కేంద్ర ఎన్నికల సంఘానికి తెలపనున్నారు.

## పాలేరు నుంచి తుమ్మల పోటీకి రెడీ

**ఖమ్మం, ఆగస్టు 23:**

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు టిక్కెట్ నిరాకరించి షాకిచ్చారు. దాంతో తుమ్మల అనుచరులు రహస్య సమావేశం నిర్వహించారు. ఖమ్మం సత్యనారాయణపురంలోని టిసివి రెడ్డి ఫంక్షన్ హాల్ లో తుమ్మల అనుచరులు మంగళవారం సమావేశమయ్యారు. పాలేరులో తుమ్మల పోటీ చేయాలని వారు నిర్ణయానికి వచ్చారు. సీఎం కేసీఆర్ తనకు పాలేరు టికెట్ ఇస్తారని మాజీ మంత్రి తుమ్మల ఆశించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి చేతిలో బీఆర్ఎస్ నుంచి పోటీచేసిన తుమ్మల ఓటమి చెందడం తెలిసిందే. అనంతరం కందాల బీఆర్ఎస్ లో చేరిపోయారు. అక్కడే తుమ్మలకు తలనొప్పి మొదలైంది. కానీ సర్వేలు చూసినా తుమ్మలకే మొగ్గ, టికెట్ కన్ఫా?మ్ అని రావడంతో ఆయన సైలెంట్ గా ఉన్నారు. కానీ పాలేరు స్థానాన్ని సిట్టింగ్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డికి బీఆర్ఎస్ కేటాయించింది. దాంతో తుమ్మల భవిష్యత్ రాజకీయ పరిణామాలపై అనుచరుల సమాలోచనలు జరుపుతున్నారు. పాలేరు నియోజవర్గ స్థాయిలోని ప్రధాన అనుచరులు సమావేశమై తుమ్మల పాలేరు నుంచి బరిలోకి దిగడం సరైనదిగా ఫిక్సయ్యారు. జిల్లాలోని తుమ్మల మద్దతుదారులు, అభిమానులు మరోసారి సమావేశం ఏర్పాటు చేసి చర్చించాలనుకుంటున్నారు. మరోసారి సమావేశం తరువాత తుమ్మలను నిర్ణయం తీసుకోవాలని కోరతామని ప్రకటించారు. నేడు జరిగిన సమావేశంలో పాలేరు అడ్డా తుమ్మల గడ్డ అంటూ తుమ్మల నాగేశ్వరరావు మద్దుతుదారులు నినాదాలు చేశారు. దాంతో పాలేరు రాజకీయాలు వేడెక్కేలా కనిపిస్తున్నాయి. కొందరు నేతలు ఖమ్మం జిల్లా నుంచి హైదరాబాద్ వెళ్లి తుమ్మలను కలిసి ఎన్నికల్లో పోటీ, పార్టీ మారాలా వద్దా అనే విషయాలపై చర్చించనున్నారని తెలుస్తోంది.బీర్ఆర్ఎస్ అభ్యర్థిగా తాను మరోసారి పాలేరు నుంచి పోటీ చేయడం ఖాయమని ఇటీవల ధీమా వ్యక్తం చేసిన తుమ్మలకు పార్టీ గట్టి షాక్ ఇచ్చింది. ఎన్నికల్లో విజయం సాధించాక గోదావరి జలాలతో పాలేరును సస్యశ్యామలం చేస్తానని తుమ్మల అనందంతో ఆయన టికెట్ కన్ఫామ్ అయిందని అంతా భావించారు. అనూహ్యంగా బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో ఆయనకు చోటు దక్కకపోవడంతో పొలిటికల్ కెరీర్ ఎలా ఉండబోతోందని చర్చ మొదలైంది.సీఎం కేసీఆర్ మొత్తం 115 మంది అభ్యర్థులతో బీఆర్ఎస్ తొలి జాబితా ప్రకటించారు. అందులో కాంగ్రెస్ ఫిరాయింపు ఎమ్మెల్యేలు, టీడీపీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు సైతం ఛాన్స్ ఇచ్చారు కేసీఆర్. వేములవాడ, స్టేషన్ ఘనపూర్ లలో బీఆర్ఎస్ అభ్యర్థులు చెన్నమనేని రమేష్ బాబు, తాటికొండ రాజయ్యలకు సైతం కేసీఆర్ షాకిచ్చారు. ఫిరాయింపు కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో ఎల్బీ నగర్ - సుధీర్ రెడ్డి, మహేశ్వరం - సబితా ఇంద్రారెడ్డి, తాండూరు - పైలెట్‌రోహిత్?రెడ్డి, ఎల్లారెడ్డి - జాజాల సురేందర్, నకిరేకల్ - చిరుమర్తి లింగయ్య, కొత్తగూడెం - వనమా వెంకటేశ్వర్?రావు, పాలేరు - కందాల ఉపేందర్?రెడ్డి, భూపాలపల్లి - గండ్ర వెంకటరమణారెడ్డి , పినపాక - రేగా కాంతారావు, ఇల్లెందు - హరిప్రియా నాయక్, కొల్లాపూర్ - హర్షవర్ధన్ రెడ్డి పేర్లను బీఆర్ఎస్ ఖరారు చేసింది. వీరిలో బోథ్ నుంచి రెండు సార్లు కాంగ్రెస్ తరపున గెలిచి బీఆర్ఎస్ లో చేరిన ఆత్రం సక్కుకు మత్రమే.. టిక్కెట్ నిరాకరించారు.

# కేసీఆర్ పై వామపక్షాల ఆగ్రహం

**హైదరాబాద్, ఆగస్టు 23:**

బిఆర్ ఎస్ అధినేత కెసిఆర్ మిత్ర ధర్మం మరిచి మోసం చేశారని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో రెండు పార్టీల నేతలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన తెలంగాణ సీపీఐ ప్రధాన కార్యదర్శి కూనంనేని సాంబశివరావు రాజకీయాలలో మోసం చేసే వారు, మోసపోయేవాళ్ళు ఉంటారని వ్యాఖ్యానించారు . మునుగోడులో బీజేపీని ఓడించేందుకే తాము బీఆర్ఎస్‌కు మద్దతిచ్చామన్నారు. కలిసి ఉందామని కేసీఆర్ చెప్పారని, కానీ ఆ తర్వాత ఇప్పుడు లెక్క ఎందుకు మారిందో ఆయనే చెప్పాలన్నారు. మునుగోడులో మద్దతివ్వడం తమ తప్పు కాదన్నారు. కేసీఆర్‌ను తాము నమ్మడం కాదని, ఆయన తమను అవసరానికి వాడుకున్నారని తీవ్ర విమర్శలు చేసారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ కలిసి పని చేద్దామని కేసీఆర్ తమతో రెండుమూడుసార్లు మాట్లాడారని, కానీ సీట్ల ప్రకటన సమయంలో తమకు కనీసం సమాచారం ఇవ్వలేదన్నారు. బిఆర్ ఎస్ తో పొత్తుల కోసం తాము ఎప్పుడూ వెంపర్లాడలేదని కమ్యూనిస్టు పార్టీల నేతలు చెబుతున్నారు. సీపీఎం, సీపీఐ.. రెండు కమ్యూనిస్ట్ పార్టీలు కలిసి భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకోనున్నారు. తమతో ఎవరైనా కలిసి వస్తే పోటీకి సిద్ధమని..లేదంటే కమ్యూనిస్టు పార్టీలు కలిసి వెళ్లాలని నిర్ణయించుకున్నాయి. సాధ్యమైనన్ని ఎక్కువ స్థానాలలో పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. వామపక్షాలకు సగంపైగా సీట్లలో ప్రభావం చూపే ఓటు బ్యాంకు ఉందని ఆ పార్టీ నేతలు నమ్ముతున్నారు. మునుగోడు ఉపఎన్నికల సమయంలో కమ్యూనిస్టులతో కేసీఆర్ పొత్తులు పెట్టుకున్నారు. ఆ పార్టీకి ఆ నియోజకవర్గంలో సాలిడ్ ఓటు బ్యాంక్ ఉండటంతో కమ్యూనిస్టు నేతల్ని ప్రగతి భవన్‌కు పిలిపించి చర్చలు జరిపారు. కమ్యూనిస్టుపార్టీల జాతీయ నేతల్ని కూడా ప్రగతి భవన్‌కు పిలిచారు. జాతీయ రాజకీయాల్లోనూ కలిసి చేయాలని నిర్ణయించుకున్నారు. మునుగోడులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో.. కమ్యూనిస్టులతో బంధం ఈ ఒక్క ఉపఎన్నికతో ఆగని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ కలిసి పోటీ చేస్తామని ప్రకటించారు. మునుగోడు ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది. అయితే ఆ తర్వాత కమ్యూనిస్టులతో కమ్యూనికేషన్ ను కేసీఆర్ నిలిపివేశారు. ఈ అంశంపై కమ్యూనిస్టుపార్టీ నేతలు కనీ సం అపాయింట్ మెంట్ కూడా ఇవ్వడం లేదని.. అసంతృప్తి వ్యక్తం చేశారు కూడా. మారిన రాజకీయ పరిస్థితుల్లో కమ్యూనిస్టులతో పొత్తు వద్దని కేసీఆర్ అనుకున్నారని జాబితాను బట్టి స్పష్టయింది. మునుగోడు ఉప ఎన్నికల్లో ఆనాడు ఉన్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా అధినేత కేసీఆర్ నుంచి పిలుపును అందుకున్నారని గులాబీ వర్గాలు తెలుపుతున్నాయి. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపొందడం వెనుక సీపీఐ, సీపీఎం ఓట్లే కారణమన్న అభిప్రాయాన్ని అన్ని పార్టీల నేతలు వ్యక్తం చేశారు. బీజేపీ నుంచి పోటీ చేసిన అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం తన ఓటమికి ప్రధాన కారణం కమ్యూనిస్టులే అని



బహిరంగంగా ప్రకటించారు. అయితే సాధారణ ఎన్నికల్లో కమ్యూనిస్టులతో పొత్తులు పెట్టుకుంటే.. చెరో రెండు, మూడు సీట్లు అయినా ఇవ్వాల్సి వస్తుందని.. ఆ సీట్లు త్యాగం చేయడం కష్టమని కేసీఆర్ నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. మొత్తంగా కమ్యూనిస్టు పార్టీలు కేసీఆర్ చేతిలో మోసపోయామని మండిపడుతున్నారు.

తామొంటో చూపిస్తామని సవాల్

తెలంగాణలో వామపక్ష పార్టీలు రగిలిపోతున్నాయి. కేసీఆర్ ఘోరంగా అవమానించారని .. వాడుకుని వదిలేశారని.. అమాయకంగా మోసపోయామని వారు భావిస్తున్నారు. అందుకే బీఆర్ఎస్‌కు తామేంటో చూపించాలని అనుకుంటున్నారు. హైదరాబాద్‌లో రెండు వామపక్ష పార్టీలు సుదీర్ఘంగా చర్చించాయి. వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించాయి. బీఆర్ఎస్‌కు బుద్ది చెప్పాలన్న నిర్ణయానికి వచ్చారు. ఇందు కోసం కాంగ్రెస్ పార్టీతో కలిసే అవకాశాలపై చర్చించాలని నిర్ణయించారు. మునుగోడు ఉపఎన్నికల్లో మద్దతు కోసం ప్రగతి భవన్‌కు పిలిచి మరీ వామపక్ష నేతలకు మర్యాదలు చేసిన కేసీఆర్.. తర్వాత వారిని పట్టించుకోలేదు. ఇప్పుడు పొత్తులు వద్దనుకున్నారు. మునుగోడు ఉపఎన్నికల తర్వాత ప్రగతి భవన్ గేట్లు కమ్యూనిస్టులకు ఓపెన్ కాలేదు. చాలా సార్లు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు సీఎం కేసీఆర్ అపాయింట్‌మెంట్ కోరినా వారికి అధినేత ఇవ్వలేదని సమాచారం. పొత్తులపై ఏదో ఒక్కటి తేల్చండి.. మా దారి మేము చూసుకుంటామని గత నెల నుంచి సీపీఐ, సీపీఎం నేతలు బహిరంగంగానే స్వరం పెంచారు. అప్పటికి వారికి ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. కానీ అన్ని అంశాలు బేరీజు వేసుకున్న తర్వాత చివరికి పొత్తు లేదని అన్ని స్థానాలకూ అభ్యర్థుల్ని ప్రకటించడం ద్వారా కేసీఆర్ తేల్చేశారు. వచ్చే ఎన్నికల్లో పోరాటం హోరాహోరీగా ఉంటుందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. దక్షిణ తెలంగాణలో సీపీఐ, సీపీఎం పార్టీలకు నమ్మకమైన ఓటు బ్యాంక్ ఉంటుంది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి, వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో కాంగ్రెస్ ప్రభావం చూపించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో గత రెండు ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ ఒక్క సీటు కంటే ఎక్కువ దక్కించకోలేకపోయింది. దక్షిణ తెలంగాణలో తక్కువలో తక్కువగా ప్రతి నియోజకవర్గంలో 5 వేల వరకు ఓట్లు ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు ఉన్నాయి. ఈ ఓట్లు గెలుపోటముల్ని తేలుస్తాయని నమ్ముతున్నారు. కానీ కేసీఆర్ కమ్యూనిస్టుల్ని వద్దనుకున్నారు. పొత్తుల సంగతి తర్వాత ముందు మన బలం పెంచుకుందామని రెండు వామపక్షాలు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే తమకు పట్టున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బహిరంగసభలతో బలాన్ని చాటుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. కొత్తగూడెంలో సీపీఐ భారీ బహిరంగ సభ నిర్వహించింది. వచ్చే ఎన్నికల్లో పోటీ ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యనే ఉంటుందని కమ్యూనిస్టులు నమ్ముతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ బలపడుతోందని.. అదే సమయంలో కర్ణాటక ఎన్నికల తర్వాత ఇక్కడ బీజేపీ పూర్తిగా బలహీనపడిందని లెఫ్ట్ నేతలు అంచనాలు వేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం, వైరా, పినపాక స్థానాలపై సీపీఐ గురిపెట్టింది. సీపీఎం సైతం అదే ఫార్ములాను అనుసరిస్తోంది. పొత్తుల విషయం పక్కన పెట్టి వారికి పట్టు ఉన్నా ప్రాంతాల్లో బలం పెంచుకునే ప్రయత్నంలో సీపీఎం నాయకులు ఉన్నారు.కామ్రేడ్ల చూపు ఇప్పుడు కాంగ్రెస్ వైపునకు మళ్లినట్లుగా చెబుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండేందుకు హస్తం పార్టీతో జతకట్టాలనిచూస్తున్నట్టు తెలుస్తోంది. ఇండియా కూటమిలో సీపీఐ, సీపీఎం భాగస్వాములుగా కొనసాగుతున్నాయి. మునుగోడు ఉపఎన్నికల సమయంలో కలసి రావాలని కాంగ్రెస్ కోరినా..బీజేపీని ఓడించాలంటే బీఆర్ఎస్ కే సాధ్యమని ప్రకటనలు చేసి.. బీఆర్ఎస్ తో వెళ్లారు. ఇప్పుడు రెండు వామపక్షాలు పార్టీలు కూడా ఈ ఎన్నికల్లో కలిసే పోటీ చేయాలనే నిర్ణయానికి వచ్చాయి. కాంగ్రెస్ తో జతకట్టడం ద్వారా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలదనే అభిప్రాయాన్ని రెండుపార్టీల నేతలూ వ్యక్తం వచ్చారు. బీఆర్ఎస్ ను ఓడించడం కూడా తమ లక్ష్యాల్లో ఒకటిగా చేసుకున్నారు.

# వలస పాలకులు వద్దే వద్దు?

**వారసత్వ నాయకులు అసలే వద్దు.**



**శ్రీకాకుళం**

హిరమండలం మండలంలోని కొమనాపల్లి, తామర, గంగుపేట, సిది, రుగడ, గ్రామాలలో సిరిపురం తేజేశ్వరరావు పర్యటించారు. ఇంకా వంశధార నిర్వాసితులకు కొంతమందికి న్యాయం జరగలేదని వాపోయారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వతంత్రమొచ్చి 76 ఏళ్లవుతోంది. ఆంధ్రప్రదేశ్లో చిట్టచివరన ఉన్న పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధిలోనూ అట్టడుగునే మగ్గిపోతోంది. అపారమైన సహజ వనరులు, అంతకు మించిన మానవ వనరులు మన ప్రాంతం సొంతం. అద్భుతమైన తెలివితేటలు, కష్టపడే తత్వం కలిగిన ప్రజలు మన ప్రాంతానికి ప్రత్యేకం. అయినా సరే పాతపట్నం ఇప్పటికీ పాత... పట్టణంగానే మిగిలిపోయింది. ఉపాధి దొరకదు. పొట్ట చేత పట్టుకుని వేల మైళ్ల దూరంలో వలస కూలీలుగా బతుకీడ్చాల్సిన దుస్థితి, ఉన్నత, వృత్తి విద్యలు అభ్యసించేందుకు అవసరమైన సంస్థలే లేవు. వ్యవసాయంపై ఆధారపడే రైతన్నలకు సాగునీటి సదుపాయం లేదు. చెంతనే నదులున్నా రక్షిత తాగునీటికి అల్లాడే గ్రామాలెన్నెన్నో. ఇప్పటికీ కనీస వైద్య సౌకర్యాలకు నోచుకుని దయనీయ స్థితి మనది. అత్యధిక జనాభా కలిగిన మన పాతపట్నం ప్రాంతంలో అగ్నిమాపక కేంద్రం లేదు, ఇలా ఒకటేమిటి అన్ని రంగాల్లోనూ మనది అత్యంత వెనుకబాటే. అని ఆయన అన్నారు. ఈ దుస్థితికి కారకులు

ఈ వెనకబాటుతనానికి బాధ్యులు ఇన్నాళ్లు పాటు మన నియోజకవర్గాన్ని ఏలిన వలస, వారసత్వ పాలకులేనని అన్నారు. నియోజకవర్గాన్ని అట్టడుగున ఉంచేసి, అభివృద్ధికి నోచుకోకుండా చేసిన నేరం వలస, వారసత్వ పాలకులదే అని అన్నారు.

# రాజకీయాలలోకి ఇసుక , మట్టి అమ్ముకోవడానికి రాలేదు

**కావలి నియోజకవర్గాన్ని ఇండియాలో నెంబర్ వన్ మోడల్ సిటీ చేస్తా-పసుపులేటి**

**కావలి**

ఏ రాజకీయ నాయకుడైన ఆస్తులు సంపాదించుకోవడానికి వస్తారు కానీ ప్రజా సేవ చేయడానికి రారని తాను మాత్రం పుట్టిన ఊరు నియోజకవర్గాన్ని భారతదేశ చిత్రం పటంలో నెంబర్ వన్ మోడల్ సిటీ చేస్తానని భారతదేశమంతా కావలి ని ఆదర్శంగా తీసుకొని వాళ్లు కూడా వాళ్ల నియోజకవర్గాలని అదే విధంగా డెవలప్ చేసే విధంగా ఒక ఆదర్శంగా తీర్చి దిద్దుతానని చెప్పారు. కావలి ట్రస్ట్ భవనంలో మీడియా సమావేశంలో పి.ఎస్.అర్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ. ఇతర పార్టీల నాయకుల వలె ఇసుక , మట్టి అమ్ముకొని వందల కోట్లు సంపాదించి కోవడానికి రాలేదని , ప్రజా సేవ చేయడానికి వచ్చానని చెప్పారు. నేను ఓడిపోయిన ప్రజా సేవలు చేస్తున్నానని , ఆయన అన్నారుకావలి నియోజకవర్గంలో కొన్ని పల్లె ప్రాంతాలలో సెంటర్ లైటింగ్ లు వందల కొద్ది వేయించానని ,కరోనా సమయంలో పేద లకు పడుతున్న కష్టాన్ని చూసి కోట్ల రూపాయలు ఖర్చు చేసి కూరగాయలు , నిత్యావసర సరుకుల అందజేశానని . ఏ రాజకీయ నాయకుడు ప్రజల కోసం సొంత నిధులు ఖర్చు చేసిన దాఖలాలు లేవని అన్నారు. ఏ పార్టీలైన అవకాశం ఇస్తే కావలి నుండి పోటీకి సిద్దంగా ఉన్నానని , వేరేచోట అవకాశం కల్పిస్తే పోటీ చేయనని లేకపోతే ఇండిపెండేట్ గా అయిన పోటీ చేస్తానని ,కావలి లో 2024 తానే ఎమ్మెల్యే అని పసుపులేటి సుధాకర్ జోస్యం చెప్పారు .

# చంద్రబాబువి అర్ధరహిత ఆరోపణలు

**ఒంగోలు**

టెక్నాలజీలో నాకు చాలా తెలుసని నిరంతరం చెప్పుకునే చంద్రబాబు ఆ టెక్నాలజీ ద్వారానే దొంగ ఓట్లు సంగతి తెలుసుకోవచ్చు కదా అని మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రశ్నించారు. టెక్నాలజీలో ప్రతీ ఒక్కటీ కనిపెట్టే చంద్రబాబు ఆదార్ సీడింగ్ ద్వారా ఎవరివి దొంగ ఓట్లో తెలుసుకోవచ్చన్నారు. నగదు బదిలీలో వందలు, వేల కోట్ల అవినీతి జరిగిందని హాస్యాస్పద ఆరోపణలు చేస్తున్నారన్నారు. బీఎల్వోలతో పాటు ఇంటింటి సర్వేకి అన్నీ పార్టీలు వెళు న్నాయని.. దొంగ ఓట్లు ఉంటే తెలిసిపోతుందన్నారు.. తెలంగాణా బీజేపీ నేత బండి సంజయ్ ఇక్కడ ఎవరికి మద్దతుగా మాట్లాడుతున్నారో ఆయనకే తెలియాలన్నారు.. వైసీపీని మరోసారి అధికారంలోకి రాకుండా చేయాలని అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారన్నారు.. తరిమి తరిమి కొడతాం.. బట్టలూడ దీసి కొడతాం అంటూ మహిళలు ఉన్నారని కూడా చూడకుండా జుగుప్సాకరంగా మాట్లాడుతున్నారన్నారు.. ఎర్రడైరీ ఉంది.. పచ్చ డైరీ ఉందంటూ అధికారులను కూడా బెదిరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.. టీడీపీ నేతలు దిగజారి మాట్లాడుతున్నారని.. వారి భాష సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు.. పోలీసులపైనే దాడులకు తెగబడటం దారుణమన్నారు.. గతంలో ఎర్రగొండపాలెం పర్యటనలో టీడీపీ నేతలే హైప్ కోసం కావాలని చంద్రబాబు కాన్వాయ్ పై దాడి చేసుకున్నారని.. రాళ్లదాడిలో వైసీపీ నేతల ప్రమేయం ఉందని రుజువు చేస్తే రాజకీయ సన్యాసం చేస్తానని మంత్రి సురేష్ సవాలు విసిరారు..

# మార్కెట్ యార్డ్ లో అభివృద్ది పనులకు భూమి పూజ

**మదనపల్లె**

మదనపల్లె మార్కెట్ యార్డు లో షాపింగ్ కాంప్లెక్స్, ఆర్వో ప్లాంట్, మరుగుదొడ్లు, అదనపు బోర్లు మంజూరు చేయడం జరిగిందని మంత్రి కాకాణి అన్నారు. బుధవారం మదనపల్లె మార్కెట్ యార్డు నందు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నవాజ్ భాషా, ఒఖఓఆఅ ఛైర్మన్ షమీంఅస్లాం, మున్సిపల్ ఛైర్ పర్సన్ వరపన మనూజ, మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శారదమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ నూర్అజామ్, డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, మార్కెట్ యార్డు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే రైతుల సంక్షేమం జరిగిందని, చంద్రబాబు పాలనలో కరువు కాటకాలతో రైతులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. రైతుల అభివృద్ధి కోసం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా మదనపల్లె మార్కెట్ యార్డు నందు అభివృద్ధి పనులు చేపట్టేందుకు భూమి పూజ నిర్వహించామని అన్నారు

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

**కడప**

కడప జిల్లా వేంపల్లె పట్టణంలోని రాయచోటి బైపాస్ రోడ్డు వద్ద బొలెరో వాహనం ఆటో ను ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని వెంటనే 108 ద్వారా వేంపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బొలెరో వాహనం అతి వేగమే కారణమని స్థానికులు చెబుతు న్నారు. బొలెరో వాహనం డ్రైవర్ మం దు తాగి అతి వేగంగా తోలడమే యాక్సిడెంట్ కు కారణమని స్థానికులు చెబుతున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ తిరుపాల్ నాయక్ యాక్సిడెంట్ వివరాలను అడిగి తెలు సుకున్నారు. బొలెరో వాహనం నడిపిన డైవర్ ను అదుపులోకి తీసుకుని వేం పల్లె పోలీస్ స్టేషన్ కు తరలించారు

# 36 మందితో టీటీడీపీ జాబితా...

**హైదరాబాద్, ఆగస్టు 23:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దూసుకొస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆగస్ట్ 21వ తేదీన తెలంగాణలో అధికార బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ 115 మంది ఎమ్మెల్యే అభ్యర్థులతో కూడన జాబితాను విడుదల చేశారు. దీంతో తెలంగాణలోని మిగిలిన రాజకీయ పార్టీలు టీ కాంగ్రెస్, టీ బీజేపీ సైతం అభ్యర్థుల ఎంపిక పనిలో ఆయా పార్టీ అధినేతలు నిమగ్నమయ్యారు.

అలాంటి వేళ.. తెలంగాణ టీడీపీ అభ్యర్థుల ఎంపికకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారు. ఆ క్రమంలో ఆగస్ట్ 21వ తేదీన చంద్రబాబుతో తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌తోపాటు రావుల చంద్రశేఖరరెడ్డి భేటీ అయ్యారు. అందులోభాగంగా వచ్చే ఎన్నికల్లో బరిలో దిగనున్న అభ్యర్థుల ఎంపికపై వారు ఈ సందర్భంగా కూలంకుషంగా చర్చిస్తున్నారు. అయితే తొలి విడతగా కొంత మంది అభ్యర్థులతో కూడిన జాబితాను విడుదల చేయాలని.. వారిని సైతం ఈ సమావేశానికి ఆహ్వానించినట్లు తెలుస్తోంది. తెలంగాణలో మొత్తం 119 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. వాటిలో తొలి విడతగా 36 మంది అభ్యర్థుల జాబితాను రెండు రోజుల్లో విడుదల చేయనున్నారని సమాచారం. అలాగే మరికొంత మంది అభ్యర్థులతో భేటీ అయి... వారి జాబితాను సైతం మరికొద్ది రోజుల్లో విడుదల చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర విభజన సమయంలో అంటే 2014లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణలో 15 మంది టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. ఆ తర్వాత వారంత.. దాదాపుగా సైకిల్ దిగి.. కారు పార్టీలోకి వెళ్లిపోయారు. దీంతో తెలంగాణలో పసుపు పార్టీ ప్రాభావం కొంత తగ్గింది. ఇక 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కేవలం రెండు సీట్లను మాత్రం గెలుచుకొంది. ఆ తర్వాత వారు సైతం కారు పార్టీలోకి జంప్ జిలానీ రాగం ఆలపించడంతో.. తెలంగాణలో టీడీపీ దాదాపుగా ఖాళీ అయిపోయింది. అయితే తెలంగాణ రాష్ట్రంలో టీడీపీకి నాయకులు లేకపోయినా.. కేడర్ మాత్రం కేసీపీ సిమెంట్‌లాగా చాలా స్ట్రాంగ్‌గా ఉందన్న సంగతి విషయం అందరికీ తెలిసిందే. అటువంటి పరిస్థితుల్లో.. జాతీయ రాజకీయాలపై దృష్టి సారించి... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం స్థాపించిన టీఆర్ఎస్ పార్టీని భారత రాష్ట్ర సమితిగా ఆ పార్టీ అధినేత కేసీఆర్ మార్చేశారు. దీంతో బీఆర్ఎస్‌లో తెలంగాణ పదం లేకుండా పోయింది. మరోవైపు 2022, నవంబర్‌లో ఖమ్మంలో టీటీడీపీ శంఖారావం పేరిట ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సారథ్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభ సూపర్ డూపర్ సక్సెస్ అయింది. అంతే తెలంగాణలో పసుపు పార్టీ.. రంగు ఏ మాత్రం వెలిసిపోలేదని తెలుగు రాష్ట్ర ప్రజలకు క్లియర్ కట్‌గా అర్థమై పోయింది. అంతే.. ఆ తర్వాత హైదరాబాద్ వేదికగా.. టీడీపీ మరో సభ నిర్వహించగా.. ఈ సభకు సైతం భారీగా తెలుగు తమ్ముళ్లు పోటెత్తారు. ఈ ఊపు ఉత్సాహంతో ఇంటి ఇంటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని చేపట్టింది టీటీడీపీ. అందులోభాగంగా మొత్తం నియోజకవర్గాల్లోని ప్రతీ మారుమూల ప్రాంతానికి ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు తీసుకు వెళ్లాయి. తీసుకు వెళ్తున్నాయి. అందులోభాగంగా గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు, కార్యక్రమాలు... అలాగే ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టిన పథకాలు, కార్యక్రమాలు ప్రజల్లోకి వెళ్లీ మరి వివరిస్తున్నాయి పార్టీ వర్గాలు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజల్లో సైతం చైతన్యం విల్లువిరుస్తోంది. అలాగే సైకిల్ పార్టీ శ్రేణుల్లో సైతం నయా జోష్ కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. మరోవైపు ముచ్చటగా మూడో సారి అధికారాన్ని అందుకోవాలని గులాబీ బాస్ కేసీఆర్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అలాగే ఈ సారి ఎలాగైనా కేసీఆర్ ను గద్దె దింపాలని బీజేపీ అగ్రనాయకత్వం సైతం పక్కా ప్రణాళికతో ముందుకు దూసుకు వెళ్తోంది. అదేవిధంగా టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత.. ఆయన నిత్యం ప్రజల్లోనే ఉంటూ... సభలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. దీంతో తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ఆయన సారథ్యంలో దౌడు తీయిస్తున్నారు. అలాంటి వేళ తెలంగాణలో టీడీపీ సైతం.. ఆయా పార్టీలకు గట్టి పోటీ ఇచ్చి.. సైకిల్ పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకు వచ్చి.. తన సత్తా చాటేందుకు టీడీపీ శ్రేణులు.. పక్కా వ్యూహంతో కదం తొక్కుతూ ముందుకు సాగుతోన్నాయి.

# బాలింత మృతి..ఆసుపత్రిపై బంధువుల దాడి

**నాగర్ కర్నూలు**

నాగర్ కర్నూల్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కోసం వచ్చిన అచ్చంపేట మండలం దర్శన్ గడ్డ తండా కు చెందిన రోజా అనే మహిళ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. ఈ నెల 15 వ తేదిన డాక్టర్ కృష్ణ సిజేరియన్ ఆపరేషన్ చేశారు. బాబు జన్మించారు. కుట్లు వేసే సమయంలో కడుపులో కాటన్ పెట్టి కుట్లు వేయడంతోమంగళవారం ఆమెకు తీవ్ర రక్తస్రావం కావడంతో తిరిగి ఆసుపత్రికి తీసుకువచ్చారు. చికిత్స చేస్తున్న రక్త స్రావం ఎంతకు ఆగ కపోవడంతో ఆమె పరిస్థితి విషమించింది. మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆగ్రహం చెందిన రోజా కుటుంబ సభ్యులు, బంధువులు అచ్చంపేట పట్టణంలో డాక్టర్ కృష్ణ నిర్వహిస్తున్న ప్రైవేటు ఆసుపత్రి పై దాడి చేసి అద్దాలను ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు. మహిళా మృతికి కారణమైన డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అంబెడ్కర్ కూడలిలో ఆందోళన చేపట్టారు. వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దారు.

# ఎన్నికల హామీలను 99 శాతం అమలు చేసాం

**గూడూరు**

దేశంలో ఎక్కడా లేని విధంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి లక్షలాది మందికి ఉచితంగా సర్టిఫికెట్లు వైసీపీ ప్రభుత్వం అందించడం జరిగిందని వైసిపి పాలన మెచ్చి మొన్న జరిగిన పంచాయతీ వార్డు మెంబర్లు సర్పంచ్ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులనే ప్రజలకు గెలిపించారని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్ వెల్లడించారు

గూడూరు పట్టణంలోని సొసైటీ లో ఉన్న ఎమ్మెల్యే నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వరప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన మేనిఫెస్టోలో హామిలన్నీ 99% ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్నారని మరికొన్ని ప్రత్యేక పథకాలు కూడా అందిస్తున్నారని గుర్తు చేశారు జగనన్న సురక్ష ద్వారా లక్షలాది మందికి ఉచితంగా సర్టిఫికెట్లు అందివ్వడం జరిగిందని తెలిపారు వైసిపి పాలనకు మెచ్చి మొన్న జరిగినటువంటి వార్డు మెంబర్లు సర్పంచ్ ఎన్నికల్లో కూడా ప్రజలు వైసీపీకే పట్టం కట్టారని అన్నారు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మోసం చేశారు కాబట్టి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఇప్పుడు ఏవేవో చేస్తామని చెప్తే ప్రజలు ఎవరూ నమ్మరని ప్రజలు వాస్తవాలు గ్రహించాలని సూచించారు

# చంద్రబాబుపై తప్పుడు కేసులు

**టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వాసు**

**కడప**

:రానున్న ఎన్నికల్లో తన ఓటమి తప్పదని గ్రహించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి టీడీపీ అధినేత చంద్రబాబును అడ్డుకోవడమే లక్ష్యంగా తప్పుడు కేసులను తెర తీశారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి తెలిపారు.కడపలోని తన కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 2న పులివెందులలో చంద్రబా బు కార్యక్రమం విజయవంతం కావడాన్ని ఓర్చుకోలేని ఆయన ఫస్టేషన్ లోకి వెళ్లిపోయారన్నారు. ప్రతిపక్షాలు బయట తిరగరాదని భావిస్తూ అక్రమ కేసులను బనాయించడం జరుగుతోందన్నారు. అంగళ్లలో జరిగిన ఘర్షణ సమయంలో తాను ఆ ప్రాంతంలో లేనప్పటికీ తనపై హత్యాయత్నం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. సుదీర్ఘకాలంగా తమ కుటుంబం రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఒక్క కేసు కూడా తమపై లేదన్నారు. ప్రజలకు సేవచేసే విధానాన్ని ఎంచుకున్నామే తప్ప హత్యా రాజకీయాలకు పాల్పడలేదన్నారు. ఈ విషయంగా తాము అన్ని సాక్ష్యాధారాలను కోర్టు దృష్టికి తీసుకు వెళ్లితే కోర్టు అధికార పార్టీ నేతలపై అక్షింతలు వేయడం జరిగిందన్నారు. అధికార బలంతో పోలీసుశాఖను వాడుకుని తమపై తప్పుడు కేసులు నమోదు చేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇదే క్రమంలో పోలీసులు అధికారపార్టీకి వత్తాసు పలకకుండా రాజ్యాంగ బద్ధంగా పనిచేయాలని సూచిస్తున్నామన్నారు. కొంతమంది పోలీసు అధికారులు టీడీపీ నేతల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తూ తప్పుడు కేసులు నమోదు చేస్తే తాము అదికారంలోకి వచ్చిన వెంటనే చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. తనపై పెట్టని తప్పుడు కేసు ఉపసంహరించుకోకపోతే పరువునష్టం దావా వేయడానికి సైతం తాము సిద్దంగా ఉన్నానని తెలిపారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై యువత చైతన్యవంతం కావాలి

**కడప**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మోసకారితనం నుంచి యువత మేల్కొని చైతన్యవంతులు కావాలని ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కరాజు రామారావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్ కుమార్ పిలుపు నిచ్చారు.జిల్లా పర్యటనలో భాగంగా కడప నగరానికి వచ్చిన లక్కరాజు రామారావును స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యంగా జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై అనేక హామిలు ఇచ్చిన పాలకులు కనీసం ఒక్క ఇటుకను కూడా ఏర్పాటు చేయలేకపోయారన్నారు. నాడు రాష్ట్ర విభజన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విభజన హామిల్లో అనేక అంశాలు చేర్చినప్పటికీ అధికారంలో ఉన్న పాలకులు వాటి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించడంతో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం కొనసాగుతోందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా అంశంపై అప్పటి నుంచి ఇప్పటివరకు అటు కేంద్రంలోని బీజేపీ, ఇటు రాష్ట్రంలోని టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మణిపూర్ తోపాటు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో దళిత మహిళల పట్ల దాడులు కొనసాగుతున్న బీజేపీ పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారించడం సహించరాని విషయమన్నారు. రాష్ట్రంలోని టీడీపీ, వైసీపీ నేతలు కేంద్రానికి వత్తాసు పలుకుతూ తమ స్వార్థ ప్రయోజనాల కోసం పాకులాడితే ప్రజలే తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలిపారు. అలాగే నిరుద్యోగ యువతకు అనేక హామిలు ఇచ్చి వాటిని విస్మరించడంపై యువజన కాంగ్రెస్ కడప నుంచి పోరుబాట పట్టనుందని ఆయన వివరించారు.

# యువతిపై లైంగిక దాడి జరగలేదు

**అనకాపల్లి**

యువతిపై లైంగిక దాడి ఆరోపణల్లో నిజం లేదని అనకాపల్లి డీఎస్పీ సత్యనారాయణ స్పష్టం చేశారు.అనకాపల్లి జిల్లా పరవాడకు చెందిన ఓ యువతిని ఈవ్టీజింగ్ చేసిన యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు చెప్పారు.అయితే కొంతమంది ఆ యువతిపై లైంగిక దాడి జరిగిందని, దిశ చట్టం ప్రకారం పోలీసులు కేసు నమోదు చేయలేదనిఅసత్య పోస్టులు పెడుతున్నా రని.. ఇది కేవలం ఈవ్ టీజింగ్ కేసు మాత్రమేనని చెప్పారు.ఆ యువతి ఈ నెల 13న రాత్రి వాకింగ్ కు వెళ్లి వస్తుండగా ఆమె చెవి రింగ్లు పడిపోయాయి.వాటిని వెతుకుతుండగా.. రామాలయం వీధికి చెందిన అక్కినేని సంతోష్కుమార్ వాహనంపై వచ్చి ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించినట్లు ఫిర్యా దు అందిందని తెలిపారు. విచారణ చేపట్టి యువకుడిని అరెస్ట్ చేసి, మంగళవారం రిమాండ్కు పంపినట్లు తెలిపారు. యువతిపై లైంగిక దాడికి పాల్పడినట్లు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని డీఎస్పీ స్పష్టం చేశారు.

# తెలంగాణ ప్రజా ప్రతినిధుల కోర్టు జడ్జి సస్పెండ్

**- సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 23**

మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో పాటు కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులపై కేసులు నమోదు చేయాలని తీర్పు ఇచ్చిన తెలంగాణ ప్రజాప్రతినిధుల కోర్టు జడ్జి జయకుమార్ ను సుప్రీంకోర్టు సస్పెండ్ చేసింది. శ్రీనివాస్ గౌడ్ కేసులో తమపైనా కేసుల నమోదుకు కోర్టు ఆదేశించడంతో ఎన్నికల కమిషన్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాజ్యాంగబద్దంగా ఏర్పడ్డ వ్యవస్థలపై ఎలా కేసులకు ఆదేశిస్తారని సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసంది. రాజ్యాంగ వ్యవస్థలపై కేసులు నమోదుకు ఇచ్చిన ఆదేశాలను నిలిపివేసి.. జడ్జి జయకుమార్ ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. 2018 ఎన్నికల సమయంలో శ్రీనివాస్ గౌడ్ నామినేషన్ తో పాటు అఫిడవిట్ ను సమర్పించారు. వాటిని ఈసీ వెబ్ సైట్ లోకి అప్ లోడ్ చేసింది. తర్వాత ఆ అఫిడవిట్ మారిపోయిందని... పాతది డిలీట్ చేసి కొత్తది అప్ లోడ్ చేశారని ఆరోపణలు వచ్చాయి. ఇలా ట్యాంపరింగ్ చేయడపై ఫిర్యాదు చేస్తూ మహబూబ్నగర్ జిల్లాకే చెందిన చలువగాలి రాఘవేంద్ర రాజు హైదరాబాద్ నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టులో గతంలోనే పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన కోర్టు కేసులు నమోదు చేయాలని ఆదేశించిందికోర్టు ఆదేశాలతో మహబూబ్ నగర్ పోలీసులు మొదట కేసులు నమోదు చేయలేదు. దీంతో పది రోజుల కిందట కోర్టు ఆదేశించినప్పటికీ కేసు నమోదు చేయలేదని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కోర్టు.. ఎన్నికల అఫిడవిట్? టాంపరింగ్? కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఇవ్వాలని పోలీసులను ఆదేశించింది. కేసు నమోదు చేశారో? లేదో? చెప్పాలని పబ్లిక్? ప్రాసిక్యూటర్కు నమోదు చేస్తే ఎఫ్?ఐఆర్? వివరాలను కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. కేసు నమోదు చేయకపోతే కోర్టు ధిక్కరణ కేసు ఎదుర్కోవాల్సి వస్తుందని మహబూబ్ నగర్ పోలీసులకు జడ్జి హెచ్చరించారు. కోర్టు హెచ్చరికలతో..ధిక్కరణ కేసు ఎదుర్కోవాల్సి వస్తుందని కోర్టు హెచ్చరించడంతో మహబూబ్ నగర్ టూ టౌన్ పోలీసులు స్పందించారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో పాటు మరో 10 మంది అధికారులపై గత శుక్రవారం ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.కోర్టు ఆదేశించినట్లుగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో పాటు మరో 10 మంది ప్రభుత్వ అధికారులను నిందితులుగా చేర్చారు. అప్పటి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ , అప్పటి స్టేట్? చీఫ్? ఎలక్షన్? ఆఫీసర్? శశాంక్ గోయల్ , అప్పటి మహబూబ్ నగర్ కలెక్టర్ రోనాల్డ్ రాస్, ఎన్నికల కమిషన్కు చెందిన అధికారులతోపాటు మొత్తం 10 మంది అధికారులపై కేసులు నమోదు చేశారు. కానీ రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన సంస్థలపై ఇలా కేసుల నమోదుకు ప్రజాప్రతినిధుల కోర్టు న్యాయమూర్తి ఆదేశించడం నిబంధనలకు విరుద్ధమని భావించిన సుప్రీంకోర్టు జడ్జిని సస్పెండ్ చేసింది.

# చంద్రయాన్ లో తెలంగాణ బిడ్డ

**హైదరాబాద్, ఆగస్టు 23**

చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టి చరిత్ర లిఖించింది. ఈ మిషన్ లో అత్యంత కీలకమైన ల్యాండింగ్ దశ.. ఈరోజు సాయంత్రం వేళ జరగనుంది. సాయంత్రం 6.04 నిమిషాలకు విక్రమ్ ల్యాండర్ జాబిలి ఉపరితలంపై సాఫ్ట్ ల్యాండ్ కానుంది. అయితే ఈ చంద్రయాన్-3 మిషన్ లో జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లికి చెందిన కృష్ణ కుమ్మరి కీలకపాత్ర పోషించారు. ఈ మిషన్ లో 2 పేలోడ్స్ కి డేటా ప్రాసెసింగ్ సాఫ్ట్ వేర్ రాశారు. ఉండవల్లికి చెందిన లక్ష్మీదేవి, మద్దిలేటి దంపతుల సంతానం కృష్ణ కుమ్మరి. పదో తరగతి వరకు కృష్ణ విద్యాభ్యాసం అంతా ఉండవల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలోనే సాగింది. అనంతరం తిరుపతిలో డిప్లొమా ఇన్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ చేశారు. ఆ తర్వాత ఈ-సెట్ పరీక్ష రాసి హైదరాబాద్ లో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. కాలేజీ ప్లేస్మెంట్ లో భాగంగా టెరా డేటా రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో 3.5 సంవత్సరాలు సాఫ్ట్వేర్ ఇంజినీర్ గా పని చేశారు. ఉద్యోగం చేస్తున్న క్రమంలోనే ఇస్రోలో ఐసీఆర్బీ పరీక్ష రాసి ఆలిండియా స్థాయిలో 4వ



ర్యాంకు సాధించారు. 2018 లో ఇస్రోలో ఓ యూనిట్ ల్యాబోరేటరీ ఫర్ ఎలక్ట్రో ఆప్టిక్స్ సిస్టమ్ లో గ్రూప్ 'ఏ' గెజిటెడ్ అధికారి స్థాయి ఉద్యోగం సాధించారు. చంద్రయాన్-3 మిషన్ లో అనేక కేంద్రాలు పని చేశాయి. మిషన్ లోని రెండు పేలోడ్స్ లో ఐదుగురు సభ్యులు పని చేశారు. అందులో ఒఊఎఅ, ఎఖాం కు కృష్ణ డేటా ప్రాసెసింగ్ అనాలసిస్ సాఫ్ట్వేర్ రాసినట్లు తెలిపారు. ఈ సాఫ్ట్వేర్ పేలోడ్స్ నుంచి వచ్చే డేటాని ఎూఖీంఅ, బెంగళూరు అందుకుంటాయి. చంద్రయాన్-3 మిషన్ కోసం 6 నెలల పాటు పని చేసినట్లు కృష్ణ వివరించారు. చంద్రయాన్-3 మిషన్ 100 శాతం విజయవంతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.చంద్రుడిపై ప్రయోగాలకు ఇస్రో చేపట్టిన చంద్రయాన్ 3 ప్రయోగం తుది దశకు చేరుకుంది. చంద్రయాన్-3 జూలై 14న మధ్యాహ్నం 2:35 గంటలకు శ్రీహరికోట రేంజ్ లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించారు భారత శాస్త్రవేత్తలు. ఆగస్టు 23న సాయంత్రం 6 గంటల 4 నిమిషాలకు చంద్రుడిపై ల్యాండర్ విక్రమ్ మాడ్యుల్ సాఫ్ట్ ల్యాండ్ జరగనుంది. అయితే కీలకమైన సాఫ్ట్ సమయంలో ఇస్రో శాస్త్రవేత్తలకు విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ కదలికల్ని జాగ్రత్తగా నిర్వహించాలి. అందుకోసం సిగ్నల్స్ ను నిర్వహించేందుకు ఇస్రోకు నాసా, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ఖాం) సహకరిస్తామని ప్రకటించాయి.ఆస్ట్రేలియాలోని న్యూ నోర్సియా అనే గ్రౌండ్ స్టేషన్ సైతం నేడు చంద్రుడిపై కీలకమైన ల్యాండింగ్ ప్రాసెస్ లో ఇస్రోకు సహకారం అందిస్తామని తెలిపింది. భారత్ కు చెందిన ఇస్రో శాస్త్రవేత్తలు వినియోగించే సొంత టెక్నాలజీ, యాంటెన్నాతో పాటు కమ్యూనికేషన్ కోసం, సిగ్నల్స్ ను సరైన విధంగా ట్రాక్ చేయడానికి నాసా, యూరప్ స్పేస్ ఏజెన్సీలు తమ యాంటెన్నాతో సహకరించడానికి సిద్ధంగాఉన్నాయి.

# తమిళిసై నుంచి అందని సమాచారం

**హైదరాబాద్, ఆగస్టు 23**

తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై ఉత్కంఠ నెలకొంది. బుధవారం ప్రమాణ స్వీకారం ఉంటుందని ప్రభుత్వం నుంచి ప్రకటన వచ్చినప్పటికీ.. ప్రమాణ స్వీకారం లేదంటూ రాజ్భవన్ వర్గాలు పేర్కొంటున్నాయి. గవర్నర్ కార్యాలయం నుంచి ఎలాంటి సమాచారం లేకపోవడంతో మంత్రి వర్గ విస్తరణపై ఉత్కంఠ నెలకొంది. దీంతో పట్నానికి పట్టంపై.. సస్పెన్స్ నెలకొంది.. ఇటీవల బీఆర్ఎస్ అభ్యర్థుల లిస్టను ప్రకటించిన సీఎం కేసీఆర్.. తాండూరు టికెట్ను పైలెట్ రోహిత్రెడ్డికి ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. అదే నియోజకవర్గంలో.. సీనియర్ నేతగా ఉన్న పట్నం మహేందర్రెడ్డికి భవిష్యత్పై అభయం ఇచ్చారు. ప్రస్తుత కేబినెట్లోకి పట్నంను తీసుకోవాలని నిర్ణయించారు. . పట్నం మహేందర్ రెడ్డి ఇవాళ ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంది. అయితే, రాజ్భవన్లో అలాంటి వాతావరణం ఏమీ కనిపించలేదు. దీంతో రేపు లేదా ఎల్లుండి ఈ ప్రమాణం ఉండొచ్చని తెలుస్తోంది. గవర్నర్ కార్యాలయం నుంచి సమాచారం వస్తే.. దానికి తగ్గట్టు అధికారులు ఏర్పాట్లు చేయనున్నారు. పట్నం మహేందర్రెడ్డిని కేబినెట్లోకి తీసుకుంటున్నట్టు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి రాజ్భవన్కు ఇప్పటికే సమాచారం అందింది. అయితే, గవర్నర్ అందుబాటులో లేని కారణంగానే ఈ కార్యక్రమానికి తేదీ, సమయం ఫిక్స్ కాలేదంటున్నారు.. ముందు అనుకున్నదాని ప్రకారం.. ఇవాళ ప్రమాణం జరగాల్సి ఉన్నా.. గవర్నర్ కార్యాలయంలో ఎలాంటి సందడి లేకపోవడంతో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది.గవర్నర్ తమిళిసై ప్రమాణ స్వీకారానికి టైమ్ ఇచ్చి ఆ తర్వాత రద్దు చేసినట్లు పేర్కొంటున్నారు. తమిళిసై తీవ్ర పంటి నొప్పితో బాధ పడుతుండటంతో మంత్రుల ప్రమాణ స్వీకారం వాయిదా వేసినట్లు సమాచారం. గవర్నర్ డెంటల్ చెకప్ కోసం హాస్పిటల్కు వెళ్లడం, ఇతర కారణాలతో క్యాన్సిల్ చేశారని తెలుస్తోంది. ఈ క్రమంలో గురువారం లేదా శుక్రవారం ప్రమాణ స్వీకారం ఉండబోతున్నట్లు తెలుస్తోంది. గవర్నర్ నిర్ణయం తర్వాత మంత్రుల ప్రమాణ స్వీకారం ఉండనుంది.తెలంగాణ ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కార్యాలయం మధ్య కొంత కాలం నుంచి వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే.. పలు బిల్లుల ఆమోదం విషయంలో తెలంగాణ ప్రభుత్వం, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మొదలైన వివాదం తారాస్థాయికి చేరి.. ఇటీవలనే సద్దుమణిగింది. ఈ క్రమంలో పట్నం మహేందర్ రెడ్డి ప్రమాణం విషయంలో.. సీఎంఓ, గవర్నర్ భవన్ వివాదం మరోసారి చర్చలోకి వచ్చింది.

# ఒకే మనిషికి పురుష,స్త్రీ జననాంగాలు

**హైదరాబాద్, ఆగస్టు 23**

జన్యు ఉత్పరివర్తనం (జెనెటిక్ మ్యూటేషన్).. పిండం ఏర్పడే సమయంలో హార్మోన్ల ప్రభావంతో ఆడ లేదా మగ అనేది నిర్ణయం అయిపోతుంది. పుట్టబోయే బిడ్డ ఆడనా లేదా మగనా అనేది తేలిపోతుంది. చాలా మందిలో సాధారణంగా జరిగే ప్రక్రియ ఇదే. అయితే జన్యు ఉత్పరివర్తనం వల్ల కొన్ని సార్లు అరుదైన ఘటనలు చోటుచేసుకుంటాయి. అలాంటి ఓ అరుదైన ఘటన హైదరాబాద్ లో జరిగింది. ఓ వ్యక్తిలో పురుష, స్త్రీ జననాంగాలు రెండూ ఉన్నట్లు తాజాగా హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలోని వైద్యులు గుర్తించారు. మంచిర్యాలకు చెందిన ఓ వ్యక్తికి వృషణాలు లేవు. ఆ వ్యక్తి 40 ఏళ్లుగా అలాగే ఉంటున్నాడు. పెళ్లి చేసుకున్నాడు, కానీ ఎంతకీ పిల్లలు పుట్టడంలేదు. గుళ్లూ, గోపురాలు తిరిగినా ఫలితం లేదు. అయితే కొన్ని రోజుల నుంచి పొత్తి కడుపు కింద విపరీతమైన నొప్పి వేధించడం మొదలు పెట్టింది. దీంతో సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రిలో చేరాడు. వైద్యులు ఆ వ్యక్తికి అల్ట్రాసౌండ్, స్కానింగ్, ఎంఆర్ఐ వంటి పరీక్షలు చేశారు. ఈ పరీక్షల్లో ఆ వ్యక్తిలో పురుష, స్త్రీ జననాంగాలు రెండూ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. జెనెటిక్ మ్యూటేషన్ (జన్యు ఉత్పరివర్తనం) కారణంగా ఈ పరిస్థితి తలెత్తినట్లు వైద్యులు తేల్చారు. సాధారణంగా పిండం ఏర్పడిన సమయంలోనే హార్మోన్ల ప్రభావంతో ఆడ, మగ అనేది నిర్ణయం అయిపోతుంది. అయితే మంచిర్యాల వ్యక్తి విషయంలో మాత్రం జన్యు ఉత్పరివర్తనం కారణంగా.. హార్మోన్ల అసమతుల్యత ఏర్పడి ఆడ, మగ రెండు రకాల జననాంగాలు ఏర్పడ్డాయి. అందులో గర్భ సంచి, ఫాలోపియన్ ట్యూబ్స్ తో పాటు వృషణాలు ఉదర భాగంలోననే ఉండిపోయాయి. ఇలాంటి వారు అన్ని అంశాల్లో మామూలుగానే ఉంటారు. హార్మోన్లు, పురుషాంగం, మీసాలు, గడ్డాలు అన్ని సాధారణంగానే ఉంటాయి. అయితే వృషణాలు మాత్రం శరీరం లోపలే ఉండిపోతాయి. ఆ వృషణాలు వీర్య కణాలను ఉత్పత్తి చేయలేవు. దాని వల్ల పిల్లలు పుట్టే అవకాశం ఉండదు. మంచిర్యాల వ్యక్తికి ఆండ్రాలజిస్టు, రోబోటిక్ సర్జన్ వైఎం ప్రశాంత్ శస్త్ర చికిత్స చేశారు. చిన్నపాటి కోతతో కూడిన ల్యాప్రోస్కోపిక్ శస్త్రచికిత్స చేసి.. గర్భసంచి, ఫాలోపియన్ ట్యూబ్స్ తో పాటు వృషణాలను కూడా తొలగించారు. సాధారణంగా 18 ఏళ్లు వయస్సు దాటిన తర్వాత కూడా వృషణాలు లోపలే ఉండిపోతే క్యాన్సర్ గా మారే ప్రమాదం ఉంటుందని.. అందువల్ల వాటిని కూడా తొలగించాల్సి వచ్చిందని ఆండ్రాలజిస్టు, రోబోటిక్ సర్జన్ వెల్లడించారు. ఇన్ని సంవత్సరాలుగా ఆ వ్యక్తి పడుతున్న ఇబ్బందులు ఈ సర్జరీతో తొలగిపోయాయని వైద్యులు తెలిపారు. అయితే పిల్లలు పుట్టే అవకాశం మాత్రం లేదన్నారు. 18 సంవత్సరాల వయసుకు ఈ సమస్యను గుర్తించి సర్జరీ చేసి వృషణాలను బయటకు తెచ్చి ఉంటే.. సాధారణంగానే జీవించే అవకాశం ఉండేదని తెలిపారు. కానీ పేదరికం, నిరక్షరాస్యత కారణంగా ఇన్నేళ్లుగా సమస్యను గుర్తించలేకపోయారని వివరించారు

# ‘వెన్నెల’ కిశోర్ హీరోగా ‘చారి 111’



వినోదానికి కేరాఫ్ అడ్రస్ ‘వెన్నెల’ కిశోర్. మేనరిజమ్స్ కావచ్చు, డైలాగ్ డెలివరీ కావచ్చు, నటనతో కావచ్చు... వినోదంలో వైవిధ్యం చూపిస్తూ, ప్రేక్షకులకు నవ్వులు పంచుతూ అలరిస్తున్నారు. హాస్య నటుడిగా మాత్రమే కాదు, కథానాయకుడిగానూ తనకు సూటయ్యే క్యారెక్టర్లు వచ్చినప్పుడు సినిమాలు చేస్తుంటారు. ‘వెన్నెల’ కిశోర్ హీరోగా నటిస్తున్న తాజా సినిమా ‘చారి 111’.

’వెన్నెల’ కిశోర్ కథానాయకుడిగా బర్కత్ స్టూడియోస్ పతాకంపై అదితి సోనీ నిర్మిస్తున్న సినిమా ‘చారి 111’. టీజీ కీర్తి కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. సుమంత్ హీరోగా నటించిన హిట్ సినిమా ‘మళ్ళీ మొదలైంది’ తర్వాత ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. ఇందులో ‘వెన్నెల’ కిశోర్ సరసన సంయుక్తా విశ్వనాథన్ కథానాయికగా నటిస్తున్నారు. మురళీ శర్మ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈరోజు సినిమాను ప్రకటించడంతో పాటు కాన్సెప్ట్ టీజర్ కూడా విడుదల చేశారు.

ఎప్పుడు ప్రశాంతంగా ఉండే సిటీకి ప్రమాదం వచ్చి పడుతుంది. దానిని ఎదిరించడం కోసం మాజీ ఆర్మీ అధికారి ప్రసాద్ రావు (మురళీ శర్మ) వస్తారు. అసలు, ఆ సమస్య ఏమిటి? విలన్ ఎవరు? అనేది వెల్లడించలేదు. కానీ, హీరో క్యారెక్టర్ ఏమిటనేది చాలా క్లారిటీగా చూపించారు. కన్ఫ్యూజ్డ్ స్పై పాత్రలో వెన్నెల కిశోర్ వినోదం అందించనున్నారు. ఈషా పాత్రలో హీరోయిన్ సంయుక్త విశ్వనాథన్, మహి పాత్రలో ప్రియా మాలిక్ నటిస్తున్నట్లు తెలిపారు. హీరోయిన్ ఫైట్స్ చేయనున్నట్లు చూపించారు.

’చారి 111’ గురించి చిత్ర దర్శకుడు టీజీ కీర్తి కుమార్ మాట్లాడుతూ “ఇదొక యాక్షన్ కామెడీ సినిమా. ఇందులో ‘వెన్నెల’ కిశోర్ గూఢచారి (స్పై) పాత్రలో కనిపిస్తారు. ఓ సిటీలో జరిగే అనుమానాస్పద ఘటనలను చేధించే రహస్య గూఢచారి పాత్రలో ఆయన లుక్ స్టైలిష్‌గా ఉంటుంది. అలాగే, ఆ పాత్రలో ఓ కన్ఫ్యూజన్ ఉంటుంది. అది ఏమిటి? గూఢచారి ఏం చేశాడు? అనేది స్క్రీన్ మీద చూడాలి. గూఢచారి సంస్థ హెడ్‌గా కథలో కీలకమైన పాత్రలో మురళీ శర్మ కనిపిస్తారు. స్టైలిష్ యాక్షన్ సన్నివేశాలతో ఆద్యంతం వినోదభరితంగా సాగుతూ ప్రేక్షకుడిని మా సినిమా అలరిస్తుంది” అని చెప్పారు.

చిత్ర నిర్మాత అదితి సోనీ మాట్లాడుతూ “స్పై జానర్ సినిమాల్లో ‘చారి 111’ కొత్తగా ఉంటుంది. ‘వెన్నెల’ కిశోర్ గారి నటన, టీజీ కీర్తి కుమార్ దర్శకత్వం సినిమాకు హైలైట్ అవుతాయి. కథలో చాలా సర్‌ప్రైజ్‌లు ఉన్నాయి. అందులో విలన్ రోల్ ఒకటి. విలన్ ఎవరనేది ప్రస్తుతానికి సస్పెన్స్. ఇప్పటి వరకు చిత్రీకరణ చేసిన సన్నివేశాలు మాకు ఎంతో సంతృప్తిని ఇచ్చాయి. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది” అని చెప్పారు.

’వెన్నెల’ కిశోర్, సంయుక్తా విశ్వనాథన్, మురళీ శర్మ, బ్రహ్మాజీ, సత్య, రాహుల్ రవీంద్రన్, పావని రెడ్డి, ‘తాగుబోతు’ రమేష్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాకు ఎడిటింగ్ : రిచర్డ్ కెవిన్ ఎ, స్టంట్స్ : కరుణాకర్, ప్రొడక్షన్ డిజైన్ : అక్షత బి హ్వసూరు, పీఆర్వో : పులగం చిన్నారాయణ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : బాలు కొమిరి, సాహిత్యం : సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి, సినిమాటోగ్రఫీ : కషిష్ గ్రోవర్, సంగీతం : సైమన్ కె కింగ్, నిర్మాణ సంస్థ : బర్కత్ స్టూడియోస్, నిర్మాత : అదితి సోనీ, రచన, దర్శకత్వం : టీజీ కీర్తి కుమార్.

# 9సెప్టెంబర్ 1న ప్రేక్షకుల్ని ‘ఖుషి’ చేసేందుకు సిద్ధమవుతున్న విజయ్ దేవరకొండ, సమంత



విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటించిన ‘ఖుషి’ రిలీజ్ కు కౌంట్ డౌన్ మొదలైంది. మరో 9 రోజుల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రాన్నిదర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించారు. తాజాగా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుందీ సినిమా. సెన్సార్ బృందం ‘ఖుషి’ మూవీకి యూఏ సర్టిఫికెట్ జారీ చేశారు. సెప్టెంబర్ 1న పాన్ ఇండియా స్థాయిలో థియేటర్స్ లో ‘ఖుషి’ గ్రాండ్ రిలీజ్ కు రెడీ అవుతోంది. టైటిల్ నుంచి టీజర్, పాటలు, ట్రైలర్ తో అన్ని వర్గాల ప్రేక్షకుల్లో ఆసక్తి కలిగించిన సినిమా ‘ఖుషి’. విజయ్ దేవరకొండ, సమంత కాంబినేషన్. లవ్, ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ రూపొందించడంలో దర్శకుడు శివ నిర్వాణ హిట్ ట్రాక్. మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడక్షన్ గ్రాండియర్..ఇవన్నీకలిపి ‘ఖుషి’ మీద భారీ ఎక్స్ పెక్టేషన్స్ తీసుకొచ్చాయి. ఇక రీసెంట్ గా సెన్సార్ నుంచి వచ్చిన హిట్ టాక్ తో థియేటర్స్ లో ప్రేక్షకులు ఈ సినిమాతో ‘ఖుషి’ చేసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.

165 నిమిషాల నిడివితో గల ‘ఖుషి’ మూవీకి యూఏ సర్టిఫికెట్ జారీ చేసింది సెన్సార్ బృందం. ఇప్పటిదాకా ఏ ఫిల్మ్ ఇండస్ట్రీలో అయినా బ్లాక్ బస్టర్ హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ రికార్డ్ చూస్తే అవన్నీ రెగ్యులర్ మూవీస్ కు కనీసం 20 నిమిషాల లెంగ్త్ ఎక్కువ ఉన్నవే. కథలో ప్రేక్షకులు లీనమైతే కాస్త ఎక్కువ లెంగ్త్ సమస్య కాదని గతంలో ఎన్నో బ్లాక్ బస్టర్స్ ప్రూవ్ చేశాయి. ‘ఖుషి’ ఔట్ పుట్ మీద టీమ్ చాలా కాన్ఫిడెంట్ గా ఉంది. ఇటీవల మ్యూజిక్ కన్సర్ట్ సూపర్ హిట్టయ్యింది. ఆడియెన్స్ లో కావాల్సినంత బజ్ ఏర్పడింది. ఇంకా అందరూ వెయిట్ చేస్తున్నది ‘ఖుషి’ ఫస్ట్ డే ఫస్ట్ షో కోసమే. భారీ అంచనాల మధ్య సెప్టెంబర్ 1న ‘ఖుషి’ సినిమాను తెలుగుతో పాటు తమిళ, మళయాల, కన్నడ, హిందీ భాషల్లో ఈ సినిమాను విడుదల చేయబోతోన్నారు.

నటీనటులు: విజయ్ దేవరకొండ, సమంత, జయరాం, సచిన్ ఖేడేకర్, మురళీ శర్మ, లక్ష్మి, అలీ, శరణ్య పొన్ వణ్నన్, రోహిణి, వెన్నెల కిషోర్, రాహుల్ రామకృష్ణ, శ్రీకాంత్ అయ్యంగార్, శరణ్య ప్రదీప్ తదితరులు.







Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950